# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, 19 ఆగష్టు, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## మూడు రోజులు వర్ష సూచన.. ఎల్లో అలెర్ట్

**హైదరాబాద్:** తెలంగాణలో మరో మూడు రోజు వర్షాలు కురవనున్నాయి. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. బంగాళాఖాతంలో ఆవర్తనం, ద్రోని కొనసాగుతోంది. ఆవర్తనం, ద్రోని కారణంగా రాష్టానికి వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. మరో ముడు రోజులు రాష్టానికి వర్ష సూచన ఉంది. ఈరోజు, రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈరోజు ఆదిలాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, - మిగతా 2వ పేజీలో



# అక్రమ కట్టడాలపై బుల్డోజర్

### గండిపేట జలాశయంలోని ఫామ్‌హౌస్‌లు నేలమట్టం

### ఓఆర్‌వో, ఎస్‌వోఎస్ స్పోర్ట్స్ విలేజీల్లో 20కి పైగా కట్టడాలు ధ్వంసం

### హిమాయత్‌సాగర్‌పైనా దృష్టి: హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్: రాజేంద్రనగర్, మొయి నాబాద్, నార్సింగి:** హైదరాబాద్‌లోని జంట జలాశయాల్లో అక్రమ కట్టడాలపై హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ఉక్కుపాదం మోపింది. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు పలు ఫామ్‌హౌస్‌లు, అతిథి గృహాలు, హొటళ్లను నేలమట్టం చేసింది. వీటి యజమానుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నాయకుల బంధువులు ఉన్నట్లు తెలుస్తోంది. అయినా అధికారులు సంకోచించకుండా తమ పని కానిచ్చారు. ఎఫ్‌టీఎల్ (పూర్తిస్థాయి నీటి మట్టం) పరిధిలో ఉంటే చాలు.. తుక్కు తుక్కు అన్నట్టుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో కూల్చివేతలను పూర్తి చేశారు. సంపన్నులు సేదతీరే ఓఆర్‌వో, ఎస్ఓఎస్ స్పోర్ట్స్ విలేజీల్లోని 12కు పైగా కట్టడాలతో కలిపి.. దాదాపు 50 భవనాలను పూర్తిగా కూలగొట్టారు. ఈ క్రమంలో అధికారుల విధులకు ఆటంకం - 2లో

**అనుమతి ఇవ్వడం కూడా నేరమే**

ఏవీ రంగనాథ్, కమిషనర్, హైడ్రా

గండిపేట ఎఫ్‌టీఎల్‌లో కట్టడాల తొలగింపు పూర్తయ్యాక, బఫర్‌జోన్‌పై దృష్టి పెడతామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. అనంతరం హిమాయత్‌సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోని నిర్మాణాలపై వేటు వేస్తామన్నారు. 'జంట జలాశయాలతోపాటు ఇతర చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో ఎలాంటి కట్టడాలు ఉండకూడదు. వీటికి అనుమతి ఇవ్వడం కూడా నేరమే. అలాంటి అధికారులపై చర్యలు తప్పవు' అని అన్నారు.



# పేద క్షత్రియుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తాం

### క్షత్రియ భవన్‌కు స్థలం కేటాయిస్తామని వెల్లడి

**హైదరాబాద్, రాయదుర్గం:** జంట నగరాలతో పాటు సైబరాబాద్ నిర్మాణంలో రాజుల పాత్ర కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం నాలుగో నగరాన్ని నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిందని, అందులో పెట్టుబడులు పెట్టే వారిని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని తెలిపారు. క్షత్రియ భవన్‌కు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన క్షత్రియ సమితి అభినందన సభలో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేరుకే రాజులు తప్ప అందులో అనేక మంది పేదలున్నారని, వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని భరోసా ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేటులో ఫార్మా, వైద్యం, విద్య, మీడియా - మిగతా 2వ పేజీలో

### రాజ్యసభ అభ్యర్థిగా నేడు సింఘ్వి నామినేషన్

హాజరుకానున్న రేవంత్‌రెడ్డి

సీఎల్పీ సమావేశంలో సింఘ్విని పరిచయం చేసిన సీఎం

త్వరలోనే రైతు కృతజ్ఞత సభ

-2వ పేజీలో



## సుంకిశాలను పరిశీలించిన విజిలెన్స్ బృందం

**పెద్దవూర:** నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పాల్తీతండా సమీపంలోని సుంకిశాల గుట్ట వద్ద నిర్మిస్తున్న భారీ ఇన్‌టేక్ వెల్ పంపింగ్ స్టేషన్ (సుంకిశాల పథకం) ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిన ప్రదేశాన్ని ఆదివారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల బృందం పరిశీలించింది. నాగార్జునసాగర్ జలాశయంలోకి ఒక్కసారిగా నీరు పోటెత్తడం, పంప్‌హౌజ్ రెండో సొరంగ మార్గం నుంచి ప్రవాహం ఉధృతంగా రావడంతో సొరంగం ముందు భాగంలో నిర్మాణంలో ఉన్న గేటుతో పాటు నీరు రాకుండా రక్షణగా నిర్మించిన కాంక్రీట్ రిటైనింగ్ వాల్ ఈ నెల 2వ తేదీన ఒక్కసారిగా కుప్పకూలిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో విజిలెన్స్ బృందం ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీతోపాటు ప్రాజెక్టును నిర్మిస్తున్న హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఇంజనీర్లతో మాట్లాడి ఘటనకు - 2వ పేజీలో

## అందరికీ రుణమాఫీ కోసం 23న రైతుదీక్ష

### 22 లక్షల మందికే మాఫీనా?: ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**నిర్మల్:** రాష్ట్ర ప్రభు త్వం అర్హులైన రైతు లందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని బీజేఎల్పీనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అలా చేయనిపక్షంలో ఈనెల 23న రైతులతో భారీ రైతుదీక్ష చేపడతామని ప్రకటించారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసాకు ఇవ్వాల్సిన నిధులనే రుణమాఫీకి మళ్లించిందని.. ఇప్పటి కే రెండు పంటలకు రైతు భరోసా సాయం ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో 60 లక్షల మంది అర్హులైన రైతులు ఉండగా.. కేవలం 22 లక్షల మందికే రుణమాఫీ చేయడమేంటని ప్రశ్నించారు. రూ.49 వేల కోట్ల రుణాలకుగాను.. రూ.17 వేల కోట్లే ఇ చ్చారని మండిపడ్డారు. రుణమాఫీ - మిగతా 2వ పేజీలో

# పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ లేదు

- కేసీఆర్, కేటీఆర్ అంటేనే జనం రాళ్లతో కొట్టే పరిస్థితి వచ్చింది
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్




**సిరిసిల్ల రూరల్, ఆగస్టు 18:** అవినీతి పార్టీగా ప్రజల్లో ముద్రపడిన బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ భారతీయ జనతా పార్టీకి లేదని, ప్రస్తుతం తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తితేనే జనం రాళ్లతో కొట్టే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలో మార్కండేయ ఆలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మహా చండీయాగంలో బండి సంజయ్‌కుమార్ ఆదివారం పాల్గొనగా ఆలయ కమిటీ, పద్మశాలీ సంఘం నాయకులు, పద్మ పూజారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అవరణంలో జరుగుతున్న యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నగల షోరూంను బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండి సంజయ్‌కుమార్ మాట్లా డారు. రాష్ట్రంలో ప్రజలకు అలవికాని హామీ లను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీలపై చర్చను పక్కదారి పట్టించేందుకు విలీన డ్రామాలు ఆడుతున్నారన్నారు. రుణమాఫీ కానీ రైతులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి డ్రామాలు ఆడుతున్నాయని అరోపించారు. రుణమాఫీపై కాంగ్రెస్ మాట తప్పిందని 64 లక్షల మంది రుణాలు తీసుకుంటే 24 లక్షల మందికే మాఫీ చేయడం ఏమిటని అన్నారు. రైతులందరికి రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీలు ప్రకారం ఎన్నికల్లో రూ 40 వేల కోట్ల రుణాలు మాఫీ - మిగతా 2వ పేజీలో

# 'ఆర్‌ఆర్‌ఆర్'కు కేంద్రం ప్రాధాన్యం

### రహదారుల కార్యాచరణ ప్రణాళికలో చోటు

### వేగం అందుకోనున్న నిర్మాణ ప్రక్రియ

**హైదరాబాద్:** హైదరాబాద్ అవుటర్ రింగు రోడ్డు అవతల నుంచి నిర్మించే ప్రాంతీయ రింగు రోడ్డు(ఆర్‌ఆర్‌ఆర్)ను కేంద్రం ప్రాధాన్యం ఇవ్వనుంది. కేంద్ర జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యాచరణ-2047లో ఆర్‌ఆర్‌ఆర్‌ను తాజాగా చేర్చారు. వికసిత్ భారత్‌లో భాగంగా విస్తరించాల్సిన రహదారుల ప్రణాళికను కేంద్రం ఇటీవల రూపొందించింది. ఆ జాబితాలో ప్రాంతీయ రింగు రోడ్డును కూడా చేర్చడంతో దీని నిర్మాణ ప్రక్రియ వేగం అందుకుంటుందని అధికారులు భావిస్తున్నారు. ప్రాంతీయ రింగు రోడ్డును ఉత్తర, దక్షిణ భాగాలుగా సుమారు 350 కిలోమీటర్ల మేర నిర్మించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. తొలుత ఉత్తర భాగాన్ని 161.52 కిలోమీటర్ల మేర నిర్మించేందుకు అలైన్‌మెంట్‌ను - 2వ పేజీలో






## వాస్తవం ఇదే.. రాహుల్, ఖర్గేకు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్:** రాష్ట్ర రైతాంగాన్ని రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందంటూ ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ లేఖ రాశారు. రాష్ట్రంలో రుణమాఫీ కాని రైతులు లక్షలాది మంది ఉన్నారని.. ప్రభుత్వం షరతులు పెట్టి 40 శాతం మందికే రుణమాఫీ చేసిందంటూ కేటీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాదిమంది రైతుల - 2లో



## రుణం రూ.2 లక్షలు దాటితే.. అదనపు చెల్లింపుల తర్వాత అమలు

### విపక్షాల చూస్తే జాలేస్తోందని తుమ్మల వ్యాఖ్య

**హైదరాబాద్:** రైతు రుణాలపై బ్యాంకులు వివరాలు అందించిన ప్రతి ఖాతాదారునికి.. అర్హతను బట్టి రుణమాఫీ చేస్తామని, అది తమ - 2వ పేజీలో




## రుణమాఫీలో 31 సాంకేతిక సమస్యలు

ప్రభుత్వానికి నివేదించిన వ్యవసాయశాఖ

పరిష్కారాల సూచన

-2వ పేజీలో



## యాదాద్రిలో భక్తుల రద్దీ

యాదాద్రి క్షేత్రానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. శ్రావణ మాసం కావడంతో వేల మంది సందర్శనకు తరలివచ్చారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా నిత్యాదాయం రూ.51,15,581 చేకూరిందని ఈవో భాస్కర్‌రావు తెలిపారు. ప్రసాదాల విక్రయంతో రూ.18,76,440, వాహనాల పార్కింగ్ రుసుం రూ.6,00,000 చేకూరినట్లు పేర్కొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 19 ఆగష్టు, 2024

## ‘ఆర్ఆర్ఆర్’కు కేంద్రం ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదించి జాతీయ రహదారి హోదాను సైతం కేంద్రం కేటాయించింది. రెండో విడతలో 189.20 కిలోమీటర్ల దక్షిణ భాగాన్ని నిర్మించేందుకు మార్గాన్ని రూపొందించారు. దీన్ని కేంద్రం ఆమోదించాల్సి ఉంది. రెండు భాగాల రహదారి నిర్మాణానికి సుమారు రూ.27 వేల కోట్ల వ్యయం అవుతుందని తాజాగా కేంద్రానికి పంపిన నివేదికలో పేర్కొన్నట్లు ఉన్నతాధికారి ఒకరు ‘ఈనాడు’కు తెలిపారు. ఉత్తర భాగం నిర్మాణానికి సుమారు రూ.14 వేల కోట్లు, దక్షిణ భాగానికి రూ.13 వేల కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించారు. రహదారి నిర్మాణ వ్యయాన్ని కేంద్రమే పూర్తిగా భరిస్తుంది. రహదారికి అవసరమైన భూసేకరణ వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరించేందుకు గతంలోనే అంగీకరించాయి. భూసేకరణ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు చేపడతామని కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల పార్లమెంటులో స్పష్టం చేశారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నెలలో జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేసింది. రానున్న మూడు నెలల్లో భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు తాజాగా తెలిపారు.

**రెండు భాగాలు ఒకేసారి సాధ్యమేనా...:** రెండు భాగాల నిర్మాణాన్ని ఒకే దఫా చేపట్టాలన్న అంశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీల సమీక్ష సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ఒకేసారి పనులు చేపట్టడం ఎంతవరకు సాధ్యమన్నది చర్చనీయాంశంగా ఉంది. ఉత్తర భాగం నిర్మాణానికి భూసేకరణ చేపట్టేందుకు అవసరమైన ప్రక్రియ తుది దశలో ఉంది. ఒకటీ రెండు ప్రాంతాల్లో భూమిని కోల్పోతున్న రైతుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. హైకోర్టులో వ్యాజ్యాలు సైతం దాఖలయ్యాయి. వాటిని త్వరగా కొలిక్కితెచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దక్షిణ భాగం రహదారిలో భూములను కోల్పోయే రైతులను గుర్తించి.. నోటీసులు జారీ చేయాల్సి ఉంది. అభ్యంతరాలను ఆహ్వానించి, పరిష్కరించాలి. రైతులు నష్టపోకుండా మానవతా దృక్పథంతో పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయంగా సాగాలి. ఇప్పటివరకు ఆ ప్రక్రియ చేపట్టలేదని రాష్ట్ర అధికారులు సైతం అంగీకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు దశలు ఒకేసారి నిర్మించటం సాధ్యమా అన్నది ప్రశ్నార్థకమే.

# రాజ్యసభ అభ్యర్థిగా నేడు సింఘ్వీ నామినేషన్

**హైదరాబాద్:** ఎమ్మెల్యేల కోటా రాజ్యసభ అభ్యర్థిగా కాంగ్రెస్ తరఫున సీనియర్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వి సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు ఆయన అసెంబ్లీ ప్రాంగణంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తారని, ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతారని గాంధీభవన్ వర్గాలు వెల్లడించాయి. కాగా ఆదివారం సాయంత్రం నానక్‌రామ్‌గూడలోని షెరటాన్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్షం (సీఎల్పీ) సమావేశంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు సింఘ్వీని రేవంత్ పరిచయం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు. సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించారు.

### సింఘ్వీ వాదనలతో రాష్ట్రానికి ప్రయోజనం: సీఎం

సీఎల్పీ సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీని ప్రతిపాదించిన వెంటనే ఆమోదించినందుకు పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టం అమలులో అనేక రాజ్యాంగ, న్యాయ చిక్కులు, అవాంతరాలు ఉత్పన్నమయ్యాయని, ఈ చట్టంలోని అంశాలపై చట్టసభలతో పాటు సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించాల్సిన అవసరం ఉందని అన్నారు.



అపరిష్కృత అంశాలపై వాదించేందుకు వీలుగా న్యాయ కోవిదుడు సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలని కోరామని చెప్పారు. తన రాజ్యసభ సభ్యత్వానికి పెద్ద మనసుతో రాజీనామా చేసిన కేకే క్రమశిక్షణ గల కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారని ప్రశంసించారు.

### త్వరలోనే రైతు కృతజ్ఞత సభ

త్వరలోనే రైతు కృతజ్ఞత సభ ఉంటుందని సీఎం చెప్పారు. సీఎల్పీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 20న రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించాలని అనుకున్నా వీలు కాలేదని చెప్పారు. రైతు కృతజ్ఞత సభ,రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంపై త్వరలో ఢిల్లీ పెద్దలతో మాట్లాడి తేదీలు వెల్లడిస్తామని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..దేశంలోని ప్రముఖ న్యాయవాదుల్లో సింఘ్వీ ఒకరని, ఆయన రాష్ట్రం నుంచి రాజ్యసభకు పోటీ చేయడం సంతోషంగా ఉందన్నారు.

### తెలంగాణ హక్కులపై మాట్లాడుతూనే ఉంటా: సింఘ్వీ

సింఘ్వీ మాట్లాడుతూ తనను తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఏఐసీసీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హక్కుల విషయంలో తాను మాట్లాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు.

### శంషాబాద్‌లో ఘన స్వాగతం

సింఘ్వీ ఆదివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. సింఘ్వీ అక్కడి నుంచి నేరుగా మాజీ ఎంపీ కె.కేశవరావు నివాసానికి వెళ్లారు. అక్కడ కొద్దిసేపు ఉన్న సింఘ్వీ ఆ తర్వాత సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ సింఘ్వీని కలిసి కర్మన్‌ఘాట్ హనుమాన్ ప్రసాదాన్ని అందజేశారు. తర్వాత సింఘ్వీ ప్రజాభవన్‌కు వచ్చారు. సింఘ్వీ దంపతులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్వాగతం పలికారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వెళ్లిన సింఘ్వీ ఆయనతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

### మహిళా సాధికారతే లక్ష్యం: సీఎం రేవంత్

**హైదరాబాద్:** రాష్ట్ర మహిళలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సాధికా రతతో పాటు వారిని కోటీశ్వరు లను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్ర మాలు అమలు చేస్తోందని చెప్పారు. రాఖీ పౌర్ణమి సందర్భం గా తెలంగాణ మహిళలకు మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమ కట్టడాలపై బుల్డోజర్

(మొదటి పేజీ తరువాయి)

కలిగించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఓ సంస్థ భారీ వెంచర్ వేసి ప్లాట్లుగా విక్రయించింది. కొందరు సంపన్నులు వాటిని కొనుగోలు చేసి చేపట్టిన నిర్మాణాలన్నీ నేలమట్టమయ్యాయి.

**అనుమతులన్నీ నకిలీలే..:** తమ నిర్మాణాలకు అనుమతులున్నట్టు పలువురు పత్రాలను తీసుకొచ్చారు. కొందరేమో నీటిపారుదలశాఖ ఇంజినీర్లు ఇచ్చినట్లు నిరభ్యంతర పత్రాలను చూపారు. మెట్రోవాటర్ వర్క్స్, ఇరిగేషన్ విభాగాల సర్వే నివేదికలతో పకడ్బందీగా వెళ్లిన హైడ్రా అధికారులు.. ఆక్రమణదారులిచ్చిన పత్రాలతో సరిపోల్చి అవన్నీ నకిలీవని తేల్చారు. మొయినాబాద్ మండలం అప్పోజీగూడ, చిలుకూరు, గండిపేట మండలం ఖానాపూర్ గ్రామాల్లో అప్పటి సర్పంచుల సంతకాలతో తయారైన కొన్ని నకిలీ అనుమతి పత్రాలను గుర్తించారు. 2009 నాటి తేదీలతో పలువురు మాజీ సర్పంచులు వాటిని జారీ చేస్తున్నట్టు తెలుసుకున్నారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హైడ్రా హెచ్చరించింది.

**ఎంతటివారైనా ఉపేక్షించం: హైడ్రా**

ఏళ్ల తరబడి హైదరాబాద్ నగరం దాహార్తిని తీర్చిన గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాలను అక్రమ కట్టడాలతో ధ్వంసం చేశారని, ఆయా భవనాల నుంచి వెలువడే మురుగు చెరువుల్లో కలుస్తోందని హైడ్రా అధికారులు వెల్లడించారు. హిమాయత్‌సాగర్ పరిధిలో మాజీ మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖుల ఫామ్‌హౌస్‌లపై ఇప్పటికే హైడ్రాకు ఫిర్యాదులొచ్చాయి. ఇది ఆరంభం మాత్రమేనని, జంట జలాశయాలకు పూర్తిస్థాయిలో విముక్తి లభించే వరకు చర్యలు కొనసాగుతాయని హైడ్రా గుర్తు చేసింది.

# హైదరాబాద్‌లో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తాం

- శ్రీ ఉప ముఖ్యమంత్రి భట్టి
- పర్యాటక కేంద్రంగా పాపన్న స్వగ్రామం అభివృద్ధి
- బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు



**హైదరాబాద్:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం రవీంద్ర భారతిలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సర్దార్ పాపన్నగౌడ్ మహారాజ్ 374వ జయంతి వేడుకలలో భట్టి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. సర్దార్ పాపన్న ఆనాడే సామాజికంగా వెనుకబడిన వారిని కలుపుకొని రాజ్యాధికారం కోసం అడుగులు ముందుకు వేశారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు సమాజంలో సమానత్వం లభించేలా పోరాడారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న స్వగ్రామం సర్వాయిపేటను అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, అందుకోసం రూ.4.7 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. పాపన్న సేవలకు గుర్తుగా హైదరాబాద్ నడిబొడ్డులో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే అయన జీవిత చరిత్రపై బుక్‌లెట్‌ను ప్రచురించనున్నట్లు భట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కష్ణమోహన్, హస్తకళా కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, బీసీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, బీసీనేత జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సర్వాయి జీవితం నేటి తరానికి ఆదర్శం

రాజ్యాధికారం కోసం బడుగులను ఐక్యం చేసి, ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు టీపీసీసీ కల్లుగీత విభాగం ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో ఘనంగా జరిగాయి. మంత్రి పొన్నంతో పాటు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, కల్లుగీత విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ తదితరులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ పాపన్నగౌడ్ జీవితం గురించి నేటి తరాలు తెలుసుకోవాలని, ఆయన బాటలో నడవాలని కోరారు. పాపన్న స్వగ్రామానికి నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. నిధుల విడుదలకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావులకు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## మూడు రోజులు వర్ష సూచన.. ఎల్లో అలెర్ట్

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది రేపు కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపేటలో అక్కడ క్కడ కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

## పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ లేదు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని ప్రకటించి బడ్జెట్‌లో రూ 26 వేల కోట్లు కేటాయించి చివరకు రూ 17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ లక్ష రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసినట్లు చెబుతూ మోసం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతులకు బ్యాంకుల నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్‌లను ఇప్పించాలని అన్నారు. రుణాలు తీసుకున్న రైతులకు క్లియరెన్స్ సర్టిఫికేట్‌లు రాకుంటే భవిష్యత్తులో ఎలాంటి రుణాలు పొందలేదనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. కల్యాణలక్ష్మి పథకానికి లక్ష రూపాయలు, తులం బంగారంతో సహా ఆరు గ్యారంటీలు ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. 30 వేల ఉద్యోగాలని చెప్పి కేవలం 12 వేల ఉద్యోగాలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అద్దాల మేడలో కూర్చొని ప్రజలకు అన్నీ చేశామని అనుకుంటుందని అన్నారు. రైతు భరోసా, బోనస్, రుణమాఫీ చేస్తామని చేయ లేదనే ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. రైతులు అమాయకులు కాదని, వారు దుఖం లో ఉన్నారని వారికి భరోసా కల్పించడంతో పాటు ఇచ్చిన హామీలు నేరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత వాగ్ధానాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

# పేద క్షత్రియుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రంగాలను రాజులే ప్రారంభించారన్నారు. “సినీరంగంలో కృష్ణంరాజు పేరు ప్రస్తావించకుండా ఉండలేరు. ఆయన నాకు అత్యంత సన్నిహితులు. ఆయన తర్వాతి తరంలో దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ.. ప్రస్తుతం హాలీవుడ్‌తో పోటీ పడేలా టాలీవుడ్ స్థాయిని పెంచిన ప్రభాస్... తదితరులంతా పట్టుదల, కృషికి నిదర్శనం. విధేయతకు మారుపేరుగా కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కర్ణాటక మంత్రి బోసురాజు నిలిచారు. అందుకే ఆ పార్టీల అధినేతలు వారికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. తెలంగాణ చట్టసభల్లో క్షత్రియుల ప్రాతినిధ్యం ఉండాలన్న ఆకాంక్ష నాకూ ఉంది. రాజకీయ చైతన్యం ఉండి, రాణించాలనే ఆసక్తి ఉన్నవారికి తొలుత పార్టీలో పదవులు ఇచ్చి, ఆ తర్వాత ఎన్నికల్లో అవకాశం కల్పిస్తానని పీసీసీ అధ్యక్షుడిగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా మాట ఇస్తున్నా” అని సీఎం పేర్కొన్నారు.

**అల్లూరి పేరు ప్రస్తావన గర్వకారణం:** హైదరాబాద్ అభివృద్ధిలో క్షత్రియులది కీలక పాత్రని కేంద్ర భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. రాష్ట్రం భౌగోళికంగా విడిపోయిందే తప్ప మానసికంగా కలిసే ఉందన్నారు. రేవంత్ ఓ పోరాటయోధుడని పేర్కొన్నారు. క్షత్రియ సేవా సమితిలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఉండాలని, ఈ సమితిని రాజకీయం చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్రమోదీ.. అల్లూరి సీతారామరాజు పేరును ప్రస్తావించడం క్షత్రియులకు గర్వకారణమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరంలో అల్లూరి సీతారామరాజు పోరాటానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో మోదీ కృషి ఉందన్నారు. క్షత్రియులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని క్షత్రియ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు పేరిచర్ల నాగరాజు కోరారు. కార్యక్రమంలో క్షత్రియ సేవా సమితి ఉపాధ్యక్షుడు రఘురామరాజు, ప్రధాన కార్యదర్శి నడిపల్లి నానిరాజు, కర్ణాటక చిన్న నీటిపారుదలశాఖ మంత్రి బోసురాజు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె.శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### క్షత్రియుల్లో పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలి

పారిశ్రామికవేత్త అల్లూరి సీతారామరాజు మాట్లాడుతూ.. తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 4–5 లక్షల మంది క్షత్రియులు ఉన్నారని, వారిలో సగానికిపైగా నిరుపేదలని తెలిపారు. నిరుపేద క్షత్రియులకు రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఆరోగ్యశ్రీకార్డులు ఇవ్వడంలేదని చెప్పారు. ఇకనైనా ప్రభుత్వం వారికి అండదండలు అందించాలని కోరారు. క్షత్రియ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తామన్నందుకు ధన్యవాదాలు చెబుతూ.. నిర్మాణ అనుమతులు సైతం ఇవ్వాలని కోరారు. దానిని క్షత్రియులకు ఒక గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ కోచైర్మన్‌గా శ్రీనిరాజును, ఐఏఎస్ అధికారి శ్రీనివాసరాజును సలహాదారుగా ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సుంకిశాలను పరిశీలించిన విజిలెన్స్ బృందం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన వివరాలను ఈ బృందం అధికారులు తెలుసుకున్నారు. సుమారు గంటన్నరకుపైగా ఇన్‌టేక్ వెల్ చుట్టూ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రిటైనింగ్ వాల్‌కు అమర్చిన గేటు మందం ఎంత ఉందో టేపుతో కొలిచారు. ఈ సందర్భంగా అధికారులు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విచారణను చేపట్టామ ని తెలిపారు. ఘటన ఎలా జరిగిందన్న విషయంలో పూర్తి విచారణ అనంతరం నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదనపు ఎస్పీలు డి.ఆనంద్‌కుమార్, జి.మధుసూద న్‌రావు, ఇంజినీరింగ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ జి.ప్రసాద్, వాటర్‌బోర్డ్ ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్, సీజీఎం శ్రీధర్, జీఎం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణం రూ.2 లక్షలు దాటితే.. అదనపు చెల్లింపుల తర్వాత అమలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ బాధ్యతని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో భారాస, భాజపా నేతలు అసత్య ప్రచారాలతో రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ప్రక్రియ కొనసాగుతుండగానే, కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఈ అంశంపై తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు రూ.2 లక్షల వరకు రుణాలకు సంబంధించి.. కుటుంబ నిర్ధారణ జరిగిన ఖాతాదారులందరికీ పథకాన్ని వర్తింపచేశామని చెప్పారు. ఈ పరిమితిలో ఇంకా రుణమాఫీ కాని ఖాతాలకు.. కుటుంబ నిర్ధారణ పూర్తిచేసి చెల్లిస్తామని స్పష్టం చేశారు. రూ.2 లక్షల ‘పైన’ రుణం ఉన్న రైతులు.. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ‘ఆపై’ మొత్తాన్ని చెల్లిస్తే, వారి అర్హతను బట్టి రూ.2 లక్షలు మాఫీ చేస్తామని తెలిపారు.

**మొదటి పంట కాలంలోనే...:** “గత ప్రభుత్వం 2014 నుంచి 2018 వరకు మొదటి విడత రూ.లక్ష లోపు రుణమాఫీ కోసం నాలుగు దఫాల్లో రూ.16,143 కోట్లే విడుదల చేసింది. 2019 నుంచి అయిదేళ్లు అధికారంలో ఉన్నా.. రెండో దఫాలో రూ.లక్ష లోపు రుణమాఫీకి రెండు విడతల్లో రూ.11,561.24 కోట్లను 16,76,420 మందికి విడుదల చేసింది. ఆ ప్రభుత్వం గద్దె దిగేనాటికి 20.84 లక్షల రుణ ఖాతాలకు ఇంకా రూ.8,579 కోట్లు చెల్లించాల్సి ఉంది. గత ప్రభుత్వ పెద్దల నిర్వాకంతో ఛిన్నాభిన్నమైన ఆర్థిక పరిస్థితుల్లోనూ.. రుణమాఫీకి రూ. 31,000 కోట్లు కేటాయించాం. ఆగస్టు 15 లోపు రూ.17,933.19 కోట్లతో రూ.2 లక్షల లోపు 22 లక్షల మందికి మొదటి పంట కాలంలోనే రుణమాఫీ చేశాం.

## రుణమాఫీ కోసం 23న రైతుదీక్ష

(మొదటి పేజీ తరువాయి)

కాని రైతు లను మళ్లీ మోసం చేసేందుకే.. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యే లకు దమ్ముంటే.. గ్రామాలకు వెళ్లి పూర్తిస్థాయి లో రైతులకు రుణాలు మాఫీ అయ్యాయో లేదో ఆరా తీయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రైతుల రుణాలను త్వరలో మాఫీ చేయాలని.. రైతుభరోసా ఖరీఫ్ సీజన్ డబ్బులను ఈ నెలా ఖరులోగా ఇవ్వాలని డిమాండ్ చేశారు

### రుణాల మాఫీలో 31 సాంకేతిక సమస్యలు

**హైదరాబాద్:** రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ పథకం అమలులో 31 సాంకేతిక సమస్యలను రాష్ట్ర వ్యవసాయశాఖ గుర్తించింది. వాటికి కారణాలను తెలియజేస్తూ, పరిష్కారాలను సూచిస్తూ ప్రభుత్వానికి ఆదివారం నివేదిక పంపించింది. పరిష్కారాల్లో కొన్ని ప్రభుత్వ పరిధిలో, మరికొన్ని బ్యాంకుల పరిధిలో ఉన్నట్లు పేర్కొంది. రుణమాఫీ కాని రైతులకు 31 సాంకేతిక కారణాల జాబితాను అందించి, అందులో వారికి సంబంధించిన సమస్యను, దానికి పరిష్కారాన్ని తెలియజేయాలని కోరింది.

## వాస్తవం ఇదే.. రాహుల్, ఖర్గేకు కేటీఆర్ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

తరఫున ఈ లేఖ రాస్తున్నా.. ముఖ్యమంత్రి చెప్పిన అబద్ధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను లేఖలో కేటీఆర్ వివరించారు. 40 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అని చెప్పి కేవలం 17 వేల కోట్లకు పైగా రుణమాఫీతో రైతులను నట్టేట ముంచింది. మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రైతులందరికీ రుణ మాఫీ చేయాలి. లక్షల మంది రైతులు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపైన ఆందోళనలను చేస్తున్నారు. సీఎం మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారు.

# ఉప్పల్‌లోని శిల్పారామంలో సురక్ష భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ వేడుకలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రాఖీ పండగను పురస్కరించుకుని బిజెపి నాయకులు %ఁ% ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్ గాందే సురక్ష భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలను ఆదివారం ఉప్పల్ లోని శిల్పారామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, గౌరవ అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు,ఈటల రాజేందర్,వక్తలుగా వనవాసి కళ్యాణాశ్రమం అ.బా.ప్ర శిక్షణ కమిటీ సభ్యులు, రాష్ట్ర సంఘటన కార్యదర్శి జాతీయ సాహిత్య పరిషత్,ఎం. సూర్యనారాయణ మూర్తిగారు మరియు ప్రముఖ కవి, ఆధ్యాత్మిక, సామాజిక విశ్లేషకులు డా. పి భాస్కర్ యోగి హాజరయ్యారు. ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్ గాందే మాట్లాడుతూ మన పండుగలను, మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించుకోవడం మన కర్తవ్యంగా భావించాలి. రాఖీకి ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉంది. మహాభారతంలో శ్రీకృష్ణుడు మరియు ద్రౌపది మధ్య బంధం గురించి, ద్రౌపదిని కృష్ణుడు రక్షించాడనేది మనకు చరిత్ర తెలుపుతుంది. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న మన రాఖీ పండుగ వేడుకను సామూహికంగా నిర్వహించేందుకు ఎస్ జి ఫౌండేషన్ %ఁ% సురక్ష భారత్ ఫౌండేషన్ ఎంతగానో శ్రమిస్తుందన్నారు. రక్షా బంధన్ కేవలం రక్తసంబంధీకులకే కాకుండా స్నేహితులు, బంధువులు మరియు పొరుగువారికి కడుతూ... మనమంతా ఒక్కటే అనే సందేశాన్ని అందజేస్తుందని, ఇలాంటి వేడుకలను ఎస్ జి ఫౌండేషన్ %ఁ% సురక్ష భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలోని కుటుంబ సమూహాలతో మన దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా నిర్వహించేందుకు మా వంతు పాత్రను నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. దేశ భక్తి, మన పండుగల చారిత్రాత్మక వారసత్వాన్ని, సంస్కృతిని ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తలపెట్టామని ఎస్ జి ఫౌండేషన్ %ఁ% సురక్ష భారత్ ఫౌండేషన్ నిర్వాహకులు గిరివర్ధన్ రెడ్డి, గడ్డం సాయి కిరణ్, సత్యనారాయణ,వెంకటరెడ్డి, డా. లోకేష్ వేముల, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, కటుకూరి రాంబాబు పాల్గొన్నారు.



## తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సంబరాలు

జూబ్లీహిల్స్ ఆగస్ట్ 18 (వాయిస్ టుడే) బొరబండ డివిజన్ సైట్ టు కాలనీలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి సందర్భంగా వారి విగ్రహం పై పూలమాలలు వేసి నివాళులర్పించి శిలాఫలకం ప్రారంభించిన బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియోద్దీన్ మరియు గౌడ్ సంఘ నాయకులు బొరబండ లోని తొలి బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా వారి విగ్రహం పై పూలమాలలు వేసి నివాళులర్పించిన బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియోద్దీన్ మరియు గౌడ్ సంఘ నాయకులు. ఈ కార్యక్రమం లో గౌడ్ సంగ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ . గణేష్ గౌడ్.. శంకర్ గౌడ్.. సురేంద్ర గౌడ్. .మహేందర్ గౌడ్ నర్సింగ్ రావు గౌడ్. మహేష్ గౌడ్ కాశయ్య గౌడ్ రాము గౌడ్ .రవి గౌడ్ .శివ కుమార్ గౌడ్. నాయకులు నరసింహా .ఆనంద్.. రవీందర్ .యాదయ్య.. చెన్నయ్య మల్లేశ్ ఇతరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కార్పొరేటర్ బండారు శ్రీవాణి,కక్కిరేణి చేతన పూలమాలలు

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి):– వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ ఆవరణలో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్,మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాస చారి, రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఉలుగొండ నారాయణదాసు, వేములకొండ వెంకన్న గౌడ్, వేములకొండ సోమశేఖర్ గౌడ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, గడ్డం సాయికిరణ్, ఎల్లా చారి, పూజారి సోమయ్య, మల్లేష్ గౌడ్, గౌడ కులస్తులు గౌడ సంఘం పెద్దలు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## కాప్రా గవర్నమెంట్ స్కూల్ నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– కాప్రా ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు పట్టికను చూసి హాజరు కానీ టీచర్స్ మీద చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది.

నాణ్యమైన ఫుడ్ నీ విద్యార్థులకు పెట్టాలని ఆయన అన్నారు. అనంతరం పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీటింగ్ లో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ,బాపు రాజ గోపాలం బాబీయా నాయక్ ,శ్రీనివాస్ చారి బి ఆర్ ఎస్ నాయకులు ఇంద్రయ్య , మైసయ్య , భాస్కర్ గౌడ్ ,మచ్చ శ్రీకాంత్ గౌడ్, కొప్పుల కుమార్, పిల్లి సాయి రాము, వడ్లకొండ కృష్ణ గౌడ్ సరోజ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కి రాఖీ కట్టిన రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆదివారం రోజు ఉప్పల్ లోని శిల్పారామంలో రాఖీ పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కి, రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు లు ఉన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వేడుకలు

**పాపన్న నిరుపేదల, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారు: తుంగతుర్తి రవి**

వాయిస్ టుడే న్యూస్, ఆగస్ట్ 18 మేడిపల్లి : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఉప్పల్ డిపో ముందు ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు హాజరై వారికి పూలమాల వేసి నివాళి అర్పించిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి..ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జయంతి సందర్భంగా ఆ మహానుభావున్ని స్మరించుకుంటున్నాము. సర్దార్ పాపన్న సాహసంతో, ధైర్యంతో నిండిన పోరాట యోధుడుగా, సామాజిక న్యాయం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి, తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడం ఆయన చేసిన సాహసాలు, తెగువ, నాయకత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. తాను సమానత్వం, సత్యం, ధర్మం కోసం చేసిన కృషి నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది అని, సర్దార్ పాపన్న అన్యాయానికి, ఆచారం పేరుతో జరుగుతున్న అణచివేతకు ఎదురు నిలిచి, న్యాయం, సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు. ఆయన చేసిన సేవలు, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. పాపన్న నిరుపేదలు, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారు. ఆయన ఆశయాలను కొనసాగించటం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఆయన కీర్తిని స్మరించుకుంటూ, తుంగతుర్తి రవి గారు ఆయన ఆశయాలను కొనసాగించడం సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు దేవేందర్ గౌడ్,లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వేముల నాదం గౌడ్,బృందాకర్ గౌడ్,కొంపల్లి వెంకటేష్ గౌడ్, యాదగిరి గౌడ్,శారదా గౌడ్, నందిత గౌడ్, దంతురి వెంకట్ గౌడ్, సోమేశ్ గౌడ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**పిర్జాదిగూడలో 374వ జయంతి సభ**

**పాల్గొన్న డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్**

వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 18 మేడిపల్లి : పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ డిపో వద్ద దళిత బహుజన విప్లవ వీరుడు స్వయం పరిపాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కొత్త రవి గౌడ్,.దర్గా దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్వాల్ దేవేందర్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ్ కమిటీ అధ్యక్షులు వేముల కేశవ నాదం గౌడ్, బృందాకర్ గౌడ్, పల్లె బాలరాజు గౌడ్, శారద గౌడ్, సదానందం గౌడ్, కే. వెంకట్ గౌడ్, గిరి గౌడ్, నందిత గౌడ్, బత్తిని రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గౌడ్స్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎలక్షన్ యువతకు రాజకీయాల్లో అవకాశం ఇవ్వాలి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 18 బాల్‌నగర్ : యువతను రాజకీయాల్లోకి రాని ఇవ్వాలి వచ్చే స్థానిక సంస్థల ఎలక్షన్ లో సర్పంచి గాని ఎంపీటీసీ జెడ్పిటిసి ఎలక్షన్లో యువతకు ముందు మార్గదర్శం ఇవ్వాలని యువత దేశానికి ఎంతో ఆదర్శం కాబట్టి మొదటి మెట్టుగా ఎదగాలంటే ఇప్పుడున్న స్థానిక సంస్థల ఎలక్షన్లు యువకుతకు మొదటి స్థానంలో బాల్ నగర్ మండల రాజకీయరంగంలో చురుకైన యువకులకు మొదటి అవకాశం ఇవ్వాలని బాల్ నగర్ మండల్ బీజేవైఎం అధ్యక్షులు సభావత్ కుమార్ నాయక్ బీజేవైఎం అధ్యక్షులు బాలనగర్ మండల్ నామ్య తాండ గ్రామ చెందిన కుమార్ నాయక్ కోరారు. మరియు ఇది గమనించిన ప్రజా ప్రతినిధులు యువతకు రాజకీయ రంగంలో అవకాశం ఇస్తారని కోరుతున్నాము.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా 18ఆగస్టు: మూసాపేట్: బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 474 వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంతో పాటుతో చాక్రాపూర్ ఘనంగా జరుపుకున్నారు ముసాపేట రైతు వేదికలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మూసాపేట లో మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి లు రామన్ గౌడ్, ఇంద్రయ్య సాగర్, మూసాపేట మాజీ ఎంపీటీసీ శెట్టి శేఖర్ లు జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం గౌడ సభ్యులతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటరాములు గౌడ్ ,తిరుపతయ్య గౌడ్ ,శశిధర్ గౌడ్, రవీందర్ గౌడ్, మాజీ సర్పంచులు భాస్కర్ గౌడ్, బుచ్చన్న గౌడ్ ,చంద్రశేఖర్ ,రేవతి, విజయ భాస్కర్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీలు సత్యనారాయణ ,సి జి గోవర్ధన్ ,చక్రపూర్ స్వామి గౌడ్ ,బీంరాజు గౌడ్, యాదయ్య గౌడ్ ,మాజీ సర్పంచ్ రఘు రాములు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆయన పౌరుషాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**టీపీసీసీ అధికార ప్రతినిధి**

**డా. సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్.**



కూకట్ పల్లి : ఆగష్టు 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 వ జయంతి సందర్భంగా పటేల్ శ్రీకాంత్ గౌడ్, పులి శివ గౌడ్ ఆధ్వర్యంలో బాలానగర్ డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా . సత్యం శ్రీరంగం పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ

సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మాభిమానం కోసం, అట్టడుగువర్గాల మనుగడ కోసం తనకు తెలియకుండానే కత్తి పట్టిన వీరుడని, రాచరికపు వ్యవస్థలో శిస్తు కట్టించుకుని అణిచేయడమే తప్ప పరిపాలన అంటే ఏంటో తెలియని చీకటి రోజుల్లో అట్టడుగు వర్గాల బానిస బతుకుల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన యోధుడని అని అన్నారు,ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యంలో ప్రభువుల అండదండలు చూసుకుని అరాచకాలకు పాల్పడుతున్న జమీందార్లు, జాగీర్దార్ల పెత్తనానికి ఫుల్‌స్టాప్ పెట్టిన ఘనుడని అన్నారు. పాపన్న జాతికో, కులానికో పరిమితం కాదని, సమాజం కోసం పాటుపడిన మహనీయుడని, అలంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, ఏ బ్లా క్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు లక్ష్మణ్, సంజీవ్, శేఖర్ గజానంద్, దయానంద్ గౌడ్, పులి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ కోటపై మొదటిగా జెండా ఎగరవేసి బహుజన రాజ్యాన్ని విస్తరించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లిబీఆగస్టు 18(వాయిస్ టుడే) ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి కార్యక్రమం మూసాపేటలోని జనతా నగర్ లో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం మూసాపేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ వ్యవస్థాపకులు రాచమల్ల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్యమైన కల్లుగీత కుటుంబంలో జన్మించిన పాపన్న మొగల్ చక్రవర్తులను గడగడలాడించిన చరిత్ర పాపన్నదని, బడుగు బలహీన వర్గాల ప్రజలను తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు పాపన్నని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంకు బండిపై ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, మాజీ కార్పొరేటర్ బాబురావు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఏ బ్లాక్ బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, గూడెపు నాగరాజు, సుభాష్ గౌడ్, చిన్ను పాష, కర్క నాగరాజు, సునీల్ యాదవ్, ఆసిఫ్ ఖాన్, స్వరూప, కేబుల్ శీను, మల్లేష్ యాదవ్, కొత్తపల్లి రవి గౌడ్, గణేష్ గౌడ్ మరియు మూసాపేట్ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 18 ఆగస్టు 2024

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ డా సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే )ఆగష్టు 18 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డా సత్య శారద , అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితము అందరికీ ఆదర్శమని , వారి ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మరియు నర్సంపేట ఆర్డిఓ కృష్ణవేణి, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని ఎ.పుష్పలత, మరియు గౌడ సంఘ నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, చిర్ర రాజు గౌడ్, డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్, గట్టు రమేష్ గౌడ్, కోలా రాజేష్ కుమార్ గౌడ్,అనంతల రమేష్ గౌడు, సుధాకర్ గౌడ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం

### టిడబ్ల్యూజేఎఫ్ వేములవాడ పట్టణ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్

వేములవాడ, ఆగస్టు,18 (వాయిస్ టుడే) టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలని వినతిపత్రం సమర్పించారు. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని గతంలో వినతిపత్రం ఇచ్చామని ఇంత వరకు ఇండ్ల స్థలాలు కేటాయించలేదని ఇప్పటికయినా ఇంటి స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందిస్తూ అర్హులైన జర్నలిస్టులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల పక్షాన ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారం కొరకై కృషి చేసే జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనది. నిరుపేదలైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారమ అయ్యేంతవరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్, జాతీయ కౌన్సిల్ మెంబర్ యూసుఫ్, జిల్లా అధ్యక్షుడు పెరుకా రవి, జవ్వాజి అంజయ్య గౌడ్, కవ్వాలా సురేందర్, అవధూత శ్రీధర్, సుంకరి నరేందర్, బొప్ప భిక్షపతి, చంద్రశేఖర్, భిక్షపతి, చింతల శ్రీనివాస్, వెంకటమల్లు, వేణు, రాజశేఖర్, సాహిద్ పాషా, ఎండి షరీఫ్, షబ్బీర్, రఫిక్, దేవేందర్ తదితరులు జర్నలిస్టులు పాల్గొన్నారు.




## బాలానగర్ సబ్ డివిజన్ పరిధిలో హాష్ ఆయిల్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

### యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీసుల సంయుక్త ఆపరేషన్

### రూ. 10లక్షల 33వేలు విలువ గల హాష్ ఆయిల్ స్వాధీనం

### బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ వెల్లడి

కూకట్‌పల్లి : ఆగష్టు 18(వాయిస్ టుడే) తెలంగాణ యాం టీ నార్కోటిక్స్ బాలానగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో రూ.10లక్షల 33 వేలు విలువ గల 1292 గ్రాముల హాష్ ఆయిల్ (258 బాటిల్స్)ను స్వాదీనం పరుచుకుని నిందితులను రిమాండ్ కు తరలించామని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ సురేష్ కుమార్ ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత రెండేళ్ల నుంచి అరకులో తక్కువ ధరకు హాష్ ఆయిల్ను కొనుగోలు చేసి, హైదారాబాద్ కు తీసుకొచ్చి ఎక్కువ ధరకు అమ్ముతు న్నాడు యూసుఫ్ గూడ కు చెందిన సింహాచలం నిందుతుడు వద్ద నుండి యూసఫ్ గూడకు చెందిన షిండే సాయి చరణ్, బన్నీ ఉదయ్ భాను, అమీర్ పేట్ కు తీసుకువచ్చి రాపర్తి ఉదయ్, ఉప్పల్కు చెందిన వికాస్ అనే నలుగురు కొనుగోలు దారులను గుర్తించి వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నామన్నారు. ఆల్ల సింహాచలంతో పాటు మచేయడం మరియు ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం మనం చూశాం. ఈ విపత్తుకు అనేక కుటుంబాలు బయ్యాయి. యువత విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దని, తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని మరియు పోలీసులను సంప్రదించడానికి లేదా పోలీసులకు స మాచారం అందించడానికి సంకోచించకుండా ఉండాలని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, హైదరాబాద్ నుంచి యువతకు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, డ్రగ్ ఫ్రీ నగరానికి కృషి చేసేందుకు ఫోన్ 30.8712671111 లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కె. సురేష్ కుమార్ డిసీపీ సీతారాం, ఎస్పీ, శ్రీధర్, డీఎస్పీ, ఏసీపీ హనుమంత్ రావు, ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కానిస్టేబుళ్లు వెంకటేష్, మరియు సిబ్బందితో పాటు పోలీసులు ఏడుగురు డ్రగ్ సప్లేయర్స్ పరారీలో ఉన్నారని గుర్తించామని, ప్రస్తుతం వారు పరారీలో ఉన్నట్లుగా తెలిపారు. ఇటీవలి కాలంలో అనేక మంది యువకు లు, విద్యార్థులు డ్రగ్సు అలవాటు పడడం, నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆదివారం రోజు యాదిగిరిగుట్ట పట్టణంలో,ఆలేరు పట్టణంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని,ఆయన జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట ఆలేరు పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించామన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం,ఖిలా షాపూర్ గ్రామం లో ఆగస్టు 18,1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మ లకు జన్మించాడన్నారు.పాపన్న ఏలాంటి వారసత్వ నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా వెలుగొందాడని,మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడని,పూలే కంటే ముందే సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికై,బహుజన సామ్రాజ్య స్థాపనకు కృషి చేశాడన్నారు. బహుజనులు ఏకమై పోరాడితే రాజాధికారం వస్తుందని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడని,17వ శతాబ్దంలోనే సొంత సైన్యంతో దాడి చేసి దక్కన్ పీఠభూమిలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వీరుడని కొనియడారు. ఈ కార్యక్రమంలోయాదగిరిగుట్ట,ఆలేరు పట్టణాల మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు గౌడ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవైస్ చిస్తీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలో ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవైస్ చిస్తీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి శాల్వా తో సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడు తు రానున్న రోజులలో అవైస్ చిస్తీకి ఇంకా పెద్ద పెద్ద పదవులు వస్తాయని తెలిపారు. ఈ లాంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ని వేడుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పొత్నక్ ప్రమోద్ కుమార్,కూర వెంకటేష్. బిస్కోంట్ల సత్య నారాయణ,పిట్టల బాలరాజు, మజర్, జలీల్, యాదగిరి ఈరాపాక నర్సింహా,బర్రె నరేష్. కూరగాయలు శ్రీను, వెంకట్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు18(వాయిస్ టుడే) సుల్తానాబాద్ పట్టణానికి చెందిన నమస్తే తెలంగాణ రిపోర్టర్ బైరగోని రవి, బిఆర్ఎస్ నాయకులు బైరగోని ప్రభాకర్ ల తండ్రి బైరగోని బక్కయ్య గౌడ్ ఇటీవల మరణించగా ఆదివారం బక్కయ్య చిత్రపటానికి పూల మాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ బి ఆర్ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పారుపల్లి గుణపతి, బి ఆర్ ఎస్ నాయకులు సర్వర్, మధుసూదన్ రెడ్డి,ఎల్లయ్య, మహ్మద్ రఫీక్, కిరణ్, విజయ్, తదితరులు ఉన్నారు..





## బొమ్మ బ్రదర్స్ రేడీమెంట్ షోరూం ప్రారంభోత్సవం చేస్తున్న భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణ%శీ%లోని స్థానిక జగ్దాపూర్ మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన బొమ్మ బ్రదర్స్ షోరూం ను భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్య అతిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతు యువత వ్యాపారం రంగం లో ముందుకు వచ్చి అభివృద్ధి వైపు పయనించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ్,జనగాం కవిత నర్సింహా చారి,ఖాజా అజీమ్ ఉద్దన్,తదితరులు పాల్గోన్నారు.



## గోల్కొండ రాజ్యాన్ని పాలించిన గొప్ప యోధుడు...

### సర్దార్ సర్వాయి పాపన్న ఘనంగా జయంతి వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణ గౌడ సంఘం లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిది గా హాజరైన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బహుజన చక్రవర్తి బలహీన వర్గాలకు చెందిన సాధారణ పౌరుడు...అణగారిన వర్గాలను చేరదీసి గెరిల్లా యుద్ధ తంత్రముతో అనేక కోటలను స్వాధీనం చేసుకొని ఏడు నెలల పాటు గోల్కొండ రాజ్యాన్ని పాలించిన గొప్ప యోధుడు...ఎంతో మందికి స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం కలిగిన పాపన్న అని ఎంఎల్ఏ ఐలయ్య అన్నారు.

ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్.గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహన్ని ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఎమ్మెల్సీ తీన్మార్ మలన్న

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రం లో ఈరసారపు యదగిరిగౌడ్ సభ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహన్నీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట ఆలేరు పట్టణంలో నివాళు లర్పించారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం,ఖిలా షాపూర్ గ్రామం లో ఆగస్టు 18-1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మ లకు జన్మిచండన్నారు.పాపన్న ఏలాంటి వారసత్వ నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా వెలుగొందాడు,మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడు,పూలే కంటే ముందే సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికై,బహుజన సామ్రాజ్య స్థాపనకు కృషి చేశాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మలన్న ,మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమిద్దాం

### సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ



సుల్తానాబాద్,పెద్దపెల్లి జిల్లా ఆగస్టు18 (వాయిస్ టుడే) సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ కమిటీ సర్దార్ సర్వాయి పాపన్న మూడు వందల డెబ్బై నాలుగు జయంతి ని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ధర్మయ్య, సర్వమ్మ దంపతులకు సామాన్య కల్లుగీత కుటుంబంలో జన్మించి గోల్కొండ కోటని రాజధానిగా చేసుకుని బహుజనుల రాజ్యాన్ని స్థాపించిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు,షాపూర్ తన రాజధానిగా చేసుకుని తెలంగాణ ప్రాంతంలోని కొలనుపాక తాటికొండ ఎలగందుల చేర్యాల హుస్నాబాద్ భువనగిరి జనగామ తో సహా అనేక ప్రాంతాలను పాలించిన నాయకుడు అని అన్నారు. క్రూరమైన ఇస్లామిక్ దౌర్జన్యాన్ని అరాచక పాలనను ముస్లిం జమీందారులపై నిరంతరం దాడులు చేసిన గాంధార గండడు ఇస్లామిక్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన భీకర యుద్ధంలో పాణాలు కోల్పోయిన వెన్నుచూపని వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని గౌడులకు కల్లుగీత కార్మికులకు పిలుపునిచ్చారు.యుద్ధాలు వద్దురా కొడకా మనది కల్లుగీత వృత్తి అది చేసి బతకాలి అని తల్లి అంటే తాటిచెట్టు ఎక్కితే ఏమొస్తది అమ్మ ముంతటి కల్లు తప్ప కొడితే గోల్కొండ కొట్టాలి అని బదులిచ్చిన వీరుడు పాపన్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యాదగోని బుచ్చయ్య గౌడ్ ,రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి వేగోళం శంకర్ గౌడ్ , రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి దేవేందర్ గౌడ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టిని వీరాస్వామి గౌడ్,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బత్తుల గణేష్ గౌడ్ ,జిల్లా కార్యదర్శి పంజాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# పేదల పక్షపాతి హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డి








తొర్రూర్ ఆగష్టు 18 వాయిస్ టూడే: పేదల పక్షపాతి ఝాన్సీరెడ్డి అని,నియోజక వర్గ అభివృద్ధి కి కంకణ బద్ధులై ఉన్నారని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి తెలియ చేశారు.ఆదివారం డివిజన్ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భం గా కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యం లో అమ్మాపురము రోడ్ లోని భద్రకాళి ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు.కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యం లో కేక్ కట్ చేశారు.దుబ్బ తండా లో కాంగ్రెస్ నాయకులు ధారావత్ సోమన్న ఆధ్వర్యం లో ఆంజనేయస్వామి ఆలయం లో పూజ లు నిర్వహించి,మొక్కలు నాటి కేక్ కట్ చేశారు.ఎస్ సి కాలని లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,కూరగాయల మార్కెట్ లో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ లు దొంగరి రేవతి- శంకర్,బిజ్జాల మాధవి అనిల్, కంఠాయపాలెం రోడ్ లో ఇరానీ చాయ్ నిర్వాహకులు,బస్టాండ్ కూడలి లో కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం,పాల కేంద్రం వద్ద యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్ ల ఆధ్వర్యం లో కేక్ కట్ చేశారు.విశ్రాంతి భవనం లోని యువ జన కాంగ్రెస్ ఆధ్వర్యం లో రక్తదాన కార్యక్రమం చే పట్టారు.ఆర్.బి గెస్ట్ హౌస్ లో మున్సిపల్ 2 వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి మహా అన్న దాన కార్యక్రమాన్ని చే పట్టారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యం లో దుబ్బతండ నుండి పాల కేంద్ర వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వ హించారు.తొర్రూర్ పట్టణం లో శాంతి కపోతాన్ని వదిలారు.ఈ కార్యక్రమాల కు ముఖ్య అతిథి గా తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.,సేవా దృక్పథం తో ఝాన్సీరెడ్డి రాజకీయాల లో అడుగు వేశారని,పౌరసత్వం రాకుండా అడ్డు పడిన వారసత్వాన్ని బరి లో నిలిపి విజయం సాధించారని తెలియ చేశారు.పాలకుర్తి నియోజక వర్గాన్ని ఆదర్శం గా తీర్చిదిద్దేందుకు ఎంఎల్ఎ యశస్వినిరెడ్డి సహకారం తో ఝాన్సీరెడ్డి కృషి చేస్తున్నారని తెలియ చేశారు.పాలకుర్తి నియోజక వర్గ ప్రజల కు సేవ చేసేందుకు ఝాన్సీ-రాజేందర్రెడ్డి అమెరికా లో విలాస వంతమైన జీవితాన్ని వదిలి వచ్చారని తెలియ చేశారు.ఎలాంటి అధికారం లేనప్పుడే పేద ప్రజల కోసం పాఠశాల లు,ఆరోగ్య కేంద్రాల ను నిర్మించిన ప్రజా సేవకురాలని,అమెరికా లో ఉన్న తెలుగు మహిళ ల సాధికారత కోసం కృషి చేసి ఎంతో మంది మహిళ ల కు ఆదర్శం గా నిలిచిన ధైర్య శీలి ఝాన్సీరెడ్డి అని కొని యాడారు.ఉద్యోగాలు నిరుత్సాహం గా ఉన్న యువత, మహిళ ల కోసం అండ గా నిలిచేందుకు కంఠాయపాలెం గ్రామ శివారు లో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్న సమాజ సేవకురాలు ఝాన్సీరెడ్డి అని,నిరంకుశ పాలన నుండి పాలకుర్తి ప్రజల కు విముక్తి కల్పించిన వీర వనిత ఝాన్సీరెడ్డి అని తెలియ చేశారు.కార్యక్రమం లో సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాతోత్ హమ్య నాయక్,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,అనుమాండ్ల నరేందర్ రెడ్డి,పెదగాని సోమయ్య, కిషోర్ రెడ్డి, బాపురెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,మున్సిపల్ కౌన్సిలర్ లు భూసాని రాము, తూనం రోజా-ప్రభుదాస్, నర్సూటి.గజానంద్,దొంగరి రేవతి,బిజ్జాల మాధవి,మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష,మండల అధ్యక్షురాలు ప్రశాంతి,కాంగ్రెస్ నాయకులు గంజి ప్రసాద్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి, ముద్దం మహబూబ్ రెడ్డి, మెరుగు.మల్లేశంగౌడ్, అచ్చిరెడ్డి, అశోక్ రెడ్డి,ఎంఎస్ గౌడ్, చెవిటి సధాకర్, ధరావత్ సోమన్న, గుండాల నర్సయ్య, విక్రమ్, రెడ్డి,కిషన్, యాదవ్, వరప్రసాద్,శంకర్,బిక్షంగౌడ్,జలీల్,నడిగడ్డ.( శీనివాస్,మద్దసాని సురేష్, పాల్గొన్నారు.



## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా ఆగస్టు18(వాయిస్ టుడే) సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ మూడు వందల యాభై ఏళ్ల క్రితం బహుజనుల కోసం మొగలుల తో, తుర్కిష్ రాజుల తో పోరాడి విజయం సాధించి గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తి అని, ఆయన ఆశయ సాధన కి బహుజనులు అంత ఏకమై రాజ్యాధికార దిశగా సాగాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన సుల్తానాబాద్ గౌడ్ సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు,త్వరలో విగ్రహ ఆవిష్కరణ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా, సుల్తానాబాద్ మండల , మున్సిపాలిటీ గౌడ సంఘం ముఖ్య నాయకులు , బహుజన కుల సంఘాల పెద్దలు, గీత కార్మికులు, గౌడ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంగళపల్లి హుస్సేన్-అడ్వకేట్ వంశీకృష్ణ



తొర్రూర్ ఆగష్టు 18 వాయిస్ టూడే: వైష్ణవి ఫంక్షన్ హాల్ లో ఈ రోజు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ చేంజ్ ఆఫ్ ఇండియా తెలంగాణ సలహా దారుడు కాకతీయ యూనివర్సిటీ మిత్రుడు మేరగోజు ఆంజనేయులు-సునిత,నూతన వధూవరులను ఆశీర్వదించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్,హైకోర్ట్ అడ్వకేట్ వంశీకృష్ణ వారు వివాహ వేడుక పాల్గొని నూతన వధూవరుల కు శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. కార్యక్రమంలో,స్నేహితులు,బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పద్ధతి లో టిర్ పిఎస్ రాష్ట్ర



## పద్మశాలి సంఘం అధ్యక్షుడి ఎలెక్షన్

### ప్రశాంతంగా తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ

తొర్రూర్ ఆగష్టు 18 వాయిస్ టూడే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పద్మ శాలి సంఘం అధ్యక్షుడి ఎన్నిక కు ఓటింగ్ మండల కేంద్రం లోని కనకమహలక్ష్మి జూవెలర్స్ షాప్ పైన కొన సాగింది.పద్మ శాలి కుల బాంధవులు ఓటు హక్కు ను పెద్దవంగర మండలం లో 139 ఓట్లు,తొర్రూర్ మండలం లో 327 ఓట్లు,దంతాలపల్లి మండలం లో 100 ఓట్లు సాయంత్రం నాలుగు గంటల వరకు 80 శాతము ఓటింగ్ ప్రక్రియ వినియోగించుకో నున్నారు.పెద్దవంగర,తొర్రూర్,దంతాలపల్లి,మండలాల లోని వివిధ గ్రామాల కు చెందిన పద్మ శాలి కుల బాంధవులు తమ ఓటు హక్కు ను వినియోగించు కున్నారు.ఈ ఓటింగ్ ప్రక్రియ ఎన్నికల అధికారుల సమక్షం లో ప్రశాంతంగా కొన సాగింది.జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న కోశాధికారి పెండెం రమేష్,జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సోమశేఖర్ తొర్రూర్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్,కోశాధికారి,పెద్దవంగర మండల అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఎలగందుల సంతోష్ కుమార్, కోశాధికారి.ఆడెపు సంజీవ,తొర్రూర్ మండల యువ జన సంఘం అధ్యక్షుడు కొండ్లె ఉమేష్,పద్మ శాలి వివిధ సంఘాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులు,కుల బాంధవులు తదితరులు ఓటు హక్కు వినియోగించు కున్నారు.పద్మ శాలి కుల బాంధవులు అధిక సంఖ్య లో పాల్గొని ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతం గా ముగించారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన జిల్లా నాయకులు



ముదిగొండ మండలం ఆగస్ట్ 18 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని గంధసిరి గ్రామానికి చెందిన పాలవాయి నరసింహారావు సంధ్యారాణి కుమారుడు వివాహనికి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మరియు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు,ముదిగొండ మండల ప్రచార కమిటీ చైర్మన్ మట్టా రవీందర్ రెడ్డి, వాచేపల్లి రవీందర్ రెడ్డి,గంధసిరి యాదవ్ సంఘం పెద్ద గొల్ల వడ్డేపూడ్డి కృష్ణయ్య,జవ్వాజి గోవిందరావు,తెల్లగొర్ల గోపి (జీపీ) హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.



## ఆర్జీకార్ ఘటనను నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల ర్యాలీ

తొర్రూరు, ఆగస్ట్ 18 వాయిస్ టుడే: కలకత్తాలో ట్రైనీ వైద్య విద్యార్థినీపై అత్యాచారం చేసి హత్యచేసిన ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి చే సమగ్ర విచారణ జరిపి,దోషులను కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయ సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని,పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం రాత్రి తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటి ఆధ్యర్యం లో కలకత్తా లోనీ ఆర్జీకార్ హాస్పిటల్ లో ట్రైనీ వైద్య విద్యార్థీ నీపై జరిగిన హత్యచారాన్ని నిరసిస్తూ అమరవీరుల స్తూపం వద్ద నుండి గాంధీ చౌక్ ,బస్టాండ్ కూడలి నుండి అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేయటం జరిగింది. ఈ సందార్భంగా మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ప్రభుత్వాలు నేటికి విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మద్యం, డ్రగ్స్,, అశ్లీల చిత్రాలు ,బూతు సాహిత్యాల ను పూర్తిస్థాయిలో అరికట్టకుండా దిశా, నిర్భయ లాంటి చట్టాలెన్ని తెచ్చిన ఉపయోగం ఏమిటని పాలకులను ప్రశ్నించారు. తక్షణమే పాలకులు స్పందించి అర్జీ కార్ ఘటనకు కారకులైన దుండగులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి, కఠినంగా శిక్షించాలని, వైద్య విద్యార్థిని కుటుంబాన్ని అక్కడి రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆఫీసులో, ఇతర అన్ని ప్రదేశాలలో పనిచేస్తున్న మహిళలకు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## కార్యకర్తలకు ధీమా.. బి ఆర్ ఎస్ సభ్యత్వ బీమా

**కేసీఆర్ నిర్ణయాలన్నీ సంచలనాలే**

**మాజీమంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి..**

**బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ బీమా చెక్కులు అందజేత**



సూర్యపేట : ఆగస్టు 18(వాయిస్ టుడే ప్రతినిధి) కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమాతో కొండంత అండగా నిలుస్తుందని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి చెంది ఇటీవల మరణించిన కార్యకర్తల కుటుంబాలకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలవాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలన్నీ సంచలనాత్మకమే అని అన్నారు. పోరాడి సాధించిన తెలంగాణలో అధికారంలో ఉన్న పదేండ్లు అన్ని రంగాల అభివృద్ధితో పాటు తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. అన్ని రంగాల అభివృద్ధితోపాటు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడంలో కేసీఆర్ కు మరెవరు సాటిరారన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామానికి చెందిన అనసూయకు, అక్కరదేవి గూడెం గ్రామానికి చెందిన పుట్ట సుజాత, లక్ష్మి, రాయిని గూడెం గ్రామానికి చెందిన నరేష్ లకు పార్టీ సభ్యత్వ బీమాకు సంబందించిన ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, మర్ల చంద్రారెడ్డి, తూడి నరసింహారావు, జూలకంటి సుధాకర్ రెడ్డి, జూలకంటి జీవన్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంధసిరిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు

ముదిగొండ మండలం ఆగస్ట్ 18 వాయిస్ టుడే : ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో ఆదివారం గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గౌడ పెద్దలు మాట్లాడుతూ... పాపన్న గౌడ్ ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూయించిన జై తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి, దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు, అని శత్రువుని చేతిలో సైతం తన ప్రాణాన్ని అప్పగించడం ఇష్టం లేక తనబాకు తో తన ప్రాణాన్ని తీసేసుకున్న గొప్ప పట్టుదల వ్యక్తి అని గొప్ప పోరాట యోధుడని సబ్బండ వర్గాల ప్రజల మన్నలు పొంది చరిత్రలో లిఖించబడిన వ్యక్తిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నిలిచిపోయారని తెలిపారు. కార్యక్రమంలో కుల సంఘం పెద్ద గౌడ్ దారగాని ఏలగొండ గౌడ్, గోవిందరావు గౌడ్, ఎంపీటీసీ సభ్యులు పంది సుభాషిణి శ్రీనివాస్, వార్డ్ నంబర్ వెంకటేష్ గౌడ్ ,మాజీ వార్డ్ నంబర్ బాబు గౌడ్, కుక్కల గోవిందరావు గౌడ్, తిరపయ్య గౌడ్, బాబు గౌడ్, గౌడ సంగం ట్రెజర్ పెద్దప్రోలు లక్ష్మయ్య గౌడ్, గోదా యలగొండ గౌడ్, భాస్కర్ రావు గౌడ్, మరియు గౌడ సంఘం యువత వీరబాబు గౌడ్, నాగబాబు గౌడ్, నవీన్ గౌడ్, గోపి గౌడ్ శ్రీను, బ్రహ్మయ్య గౌడ్, మాధవరావు గౌడ్, పాపయ్య గౌడ్, హస్సెన్ గౌడ్, నిశాంత్ గౌడ్, కానిస్టేబుల్ ఫరీద్ బాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

### విగ్రహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆదివారం యాదిగిరిగుట్ట పట్టణంలో,ఆలేరు పట్టణంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట ఆలేరు పట్టణంలో నివాళులర్పించడం జరిగిందన్నారు.జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం,ఖిలా షాపూర్ గ్రామం లో ఆగస్టు 18న1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మ లకు జన్మిచండన్నారు. పాపన్న ఏలాంటి వారసత్వ నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా వెలుగొందాడు,మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడని,పూలే కంటే ముందే సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికై,బహుజన సామ్రాజ్య స్థాపనకు కృషి చేశాడు.బహుజనులు ఏకమై పోరాడితే రాజాధికారం వస్తుందని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.17వ శతాబ్దంలోనే సొంత సైన్యంతో దాడి చేసి దక్కన్ పీఠభూమిలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వీరుడని కొనియడారూ. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట,ఆలేరు పట్టణాల మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు గౌడ కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## అభిషేక్ మను సంఘ్వీని కలిసిన మధు యాష్కీ

ఎల్బీనగర్ ఆగస్టు 18 (వాయిస్ టుడే)కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వీ నగరానికి విచ్చేసిన సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ ఛైర్మన్ మధుయాష్కి గౌడ్ ఈ రోజు కలవడం జరిగింది. సింఘ్వీ దంపతులకు పుష్పగుచ్చాలు అందజేసి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన ప్రసాదాన్ని మధు యాష్కీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ దేవాలయానికి గోశిక వెంకటేశం ఆర్థిక చేయూత

ఎల్బీనగర్ ఆగస్టు 18 (వాయిస్ టుడే) ఎల్ బి నగర్ స్వరస్వతి నగర్ కాలనీ లో ఉన్న హనుమాన్ దేవాలయం కమిటీ చైర్మన్ విడియాల కేశవులు ఆధ్వర్యంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ గోశిక వెంకటేశం హనుమాన్ దేవాలయానికి శాశ్వత ట్రస్ట్ మెంబెర్ గా 10116/- రూపాయలు చెక్ అందజేశారు అదేవిధంగా దేవాలయ పంతులుకి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.



## న్యూ లక్ష్మీపురంలో ఘనంగా ముత్యాలమ్మకి బోనాలు

ముదిగొండ మండలం ఆగస్ట్ 18 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం మహిళలు ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పువాయిద్యాలతో వీదులగుండా అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కష్టజీవుల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టులే..

**చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రతినిధ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారు.**

**అధికార బలంతో కాదు..జనబలంతో**
**కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలబెదాం.**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**

**ఉత్సహంగా సీపీఐ భద్రాద్రి జిల్లా నిర్మాణ సమావేశం**



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కష్టజీవుల వెన్నంటి ఉండేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని తొలుత అరుణ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు, కార్మికుల అండగా ఉంటూ సమస్యల పై ప్రశ్నిస్తూ పోరాడాది కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర కమ్యునిస్టు పార్టీకి ఉందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో నిరుపేదలకు భూముల పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకే ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో ఎన్నో పార్టీలు వస్తూ ఉంటాయి పోతుంటాయి కానీ వందేళ్లు అధికారం లేకున్నా నిలబడగలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక సీపీఐ అని, దాన్ని మరింత బలోపేతం చేస్తూ జనబలంతో కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలబెడదాం అని, కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉంటే వారి తరుపున పోరాడుతారనీ ప్రజలు గుర్తించారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని ప్రతి మండలంలో ప్రాతినిధ్యం ఉండే విధంగా కార్యకర్తలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందని నిత్యం ఏదో ఒక మూలన మహిళలపై దాడులు, హత్యలు హత్యాచారాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి కఠిన చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు రాజకీయ రిపోర్ట్, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా జిల్లా రాజకీయ రిపోర్ట్ ప్రవేశపెట్టారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, పుల్లారెడ్డి, కె సారయ్య, ఏపూరి బ్రహ్మం, మున్నా లక్ష్మీ కుమారి, ఎస్డి సలీం, నరాటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, రావులపల్లి రవికుమార్, కమటం వెంకటేశ్వరరావు, చంద్ర నరేంద్రకుమార్, రేసు ఎల్లయ్య, మండల, పట్టణ కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వం ధ్యేయం

**టెక్స్ టైల్ పార్క్ తో పరకాల ప్రాంత రూపురేఖలు మారుతాయి**

**గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం పరిహారం అందిస్తాం**

**మాది రైతు పక్షపాతి ప్రభుత్వం**

**రూ.11 కోట్లకు పైగా నిధులతో పరకాల లో అమృత్ పథకం**

**పరకాల నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన**

**నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం**



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ పట్టణంలో రూ. 5కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు, రూ. 11.74 కోట్లతో అమృత్ 2.0 పథకానికి సంబంధించిన పనులను స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య తో తో కలిసి ప్రారంభించారు.

అనంతరం పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో పరకాల నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ తో ఈ ప్రాంత అభివృద్ధి రూపురేఖలు మారనున్నాయని, రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కొరియా పర్యటనకు వెళ్ళిన ముఖ్యమంత్రి టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి పెద్ద కంపెనీలతో చర్చలు జరిపారని, ఆయా సంస్థల ప్రతినిధులు కొద్దిరోజుల్లో ఇక్కడ పర్యటించి టెక్స్ టైల్ పార్కులో పరిశ్రమలు పెట్టడానికి సుముఖత వ్యక్తంచేశారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇది శుభవార్త అని అన్నారు. వరంగల్, హనుమకొండ మీదుగా వెళ్తున్న జాతీయ రహదారికి భూ సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం విలువైన భూములు అనేది వాస్తవమని, ప్రజలకు, రైతులకు ఎవరికి ఇబ్బంది లేకుండా పరిహారం అందిస్తామన్నారు. భూములు ఇస్తున్న రైతులకు మంచి పరిహారం అందిస్తుందని, ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజలకు రైతులకు అనుకూలంగా ఉండే విధంగా మంచి పరిహారం అందించాలని ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు. హైవే కోసం భూములు ఇస్తున్న రైతులకు 40 శాతం వరకు పరిహారం అందించినట్లు పేర్కొన్నారు. మిగతా పరిహారాన్ని అందించేందుకు స్థానిక శాసనసభ్యులు, ఇతర ముఖ్య నాయకులతో కలిసి రాబోయే కొద్ది రోజుల్లో గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం కావాల్సిన మొత్తం ఏరియాను కేంద్ర ప్రభుత్వానికి, ఎన్.హెచ్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేయనున్నట్లు తెలిపారు. వాటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తుందన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా కోనయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ కోసం సుమారుగా రూ. 41 కోట్లను మంజూరు చేశారని చెప్పారు. పనులను పూర్తి చేసేందుకు ఏజెన్సీని కూడా ఫైనల్ చేశారని అన్నారు. అప్పుడు ఒకపక్క గోదావరి పరివాహక ప్రాంతం, మరో పక్క కృష్ణా పరివాహక ప్రాంతంలోని రిడ్జ్ లో ఈ లిఫ్టు ఉంటుందని, కాకతీయ కెనాల్ మీద లిఫ్టు ఏర్పాటు చేయడం కోసం ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గత ముఖ్యమంత్రి హయాంలో ఈ పనులకు సుమారుగా రూ. 114 కోట్లకు పెంచారని పేర్కొన్నారు. 14వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు కొంతవరకైతే పనులను పూర్తి చేశారని.. వాటికి మోటార్లను కొన్నారని.. కాని వాటిని కనీసం డ్రై రన్ కూడా చేయలేదన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో ఆ లిఫ్టు ఇరిగేషన్ ఈ ప్రభుత్వం ప్రారంభించబోతుందని ఈ ప్రాంత రైతులకు ఇక్కడి నుండి తెలియజేస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం పరకాల లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆర్భాటంగా మొదలుపెట్టిందని అన్నారు. ఆసుపత్రిలో భవనం పైపెచ్చులు ఊడిపడుతూ ప్రమాదకరంగా మారిందని స్థానిక ఎమ్మెల్యే, అధికారులు చెబుతున్నారని వెంటనే పాత ఆసుపత్రిని తరలించి వైద్య సేవలు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. రాబోయే నెల రోజుల్లోనే ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్ ను పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. పరకాల మున్సిపాలిటీ ని ఆనుకుని ఉన్న సమీపంలోని చెరువు అలుగు పోస్తుండడంతో అక్కడి నుండి నీరంతా పరకాలను ముంచేత్తుతుందన్నారు. దానికి సంబంధించిన డ్రైన్ సరైన వెడల్పు, పొడవు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం రూ. 4కోట్లతో పనులను సరైన విధంగా టెక్నికల్ గా చేపట్టలేదన్నారు. భవిష్యత్తుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన విధంగా డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామాలకు పట్టణాలకు మంచినీరు అందించేందుకు అమృత్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించాల్సి ఉండగా ఆనాటి ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన నీటిని అందిస్తామని అన్నారని తెలిపారు. ఇటీవల మిషన్ భగీరథ కు సంబంధించి సర్వే నిర్వహించగా 51శాతం మంచి నీరు రావడం లేదని ఆ సర్వేలో తేలిందన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు, ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీటిని తమ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. దీనిలో భాగంగానే 11 కోట్లకు పైగా నిధులతో పరకాలలో అమృత్ పథకానికి ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. అభివృద్ధిని సంక్షేమాన్ని సమతులంగా రాష్ట్రంలో చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు.

అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మంజూరైన 11 కోట్ల రూపాయలతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు, డ్రైనేజీ, తదితర అభివృద్ధి పనులను పూర్తిస్థాయి వివరాలతో కూడిన ప్రగతి నివేదికతో చేపడితే బాగుంటుందని అన్నారు. మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ఇండ్లను కేటా స్తామని ముఖ్యమంత్రి ప్రకటించా రని వెంటనే వారి పేర్ల జాబితాను అధికారులు రూపొందించి ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ మూడో వారంలో మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. మెగా జాబ్ మేళా తో టెక్స్ టైల్ పార్క్ లో ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ ఛైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, పరకాల మున్సిపాలిటీ కమీషనర్ నరసింహ, పరకాల టౌన్ ప్లానింగ్ అధికారి సుష్మ, వివిధ మండలాల తహసిల్దారులు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 18) అదివారం బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశమందిరంలలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి పాల్గొని పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి అనుసరణీయమని పేర్కొన్నారు. మహనీయుల త్యాగ నిరతి నేటి తరాల వారు తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ పోరాట తెగువ అసామాన్యమైనదని కొనియాడారు. మొఘల్ రాజుల కాలంలో దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న అన్నారు. పాపన్న గౌడ్ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసమాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని, ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ సమానులేననే భావన పెంపొందేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌడ కులాల వారికి తాటి బెల్లం తయారీకి, తాటి చెట్లు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ద్వారా నాటుటకు, మహిళా శక్తి సంఘాల ద్వారా తాటి బెల్లం విక్రయాల గురించి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని, కులవృత్తిని ప్రోత్సాహకంగా సాగేందుకు పలు సూచనలు చేశారు. కాటమయ్య రక్ష పథకం ద్వారా గౌడ కులస్తులకు రక్షణ కిడ్స్ అందించడం శిక్షణఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా పరిపాలన అధికారి గన్యా, బండి రాజుగౌడ్, అందెం గంగరాజు , కె. గౌతమ్, ఆబ్కారి శాఖ టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ. జె. రమేష్, ఆబ్కారి శాఖ ఎస్.ఐ. , పాసిని వెంకన్నగౌడ్ , బి. రవి గౌడ్ , ఇజ్జగాని రవి గౌడ్ కొదుమురి సత్యనారాయణ బొర్రా జయమ్మ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు

**(వాయిస్ టుడే ప్రతినిధి హుస్నాబాద్ నియోజకవర్గం)**

కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామం

17వ శతాబ్దంలోనే బహుజన రాజైనా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చరిత్ర తిరగరాసిన పేదోళ్ల రాజు , వెలుగులోకి రాని యోధుని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర

17న శతాబ్ధంలో....అప్పటికి ఆంగ్లేయులు ఇంకా భారతదేశంపై కన్నేయడం కన్నా ముందు.. సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని.. మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న...కానీ ఆ చరిత్ర పుటల్లో కొందరి అమరవీరుల త్యాగాలకు సరైన స్థానం దక్కలేదు. అలాంటి వారిలో ఒకరు సర్దార్ సర్వాయి పాపన్.

### రాచరికపు వ్యవస్థపై రిగిలిన వ్యతిరేకత

ఒకప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా.. ప్రస్తుతం జనగాం జిల్లాలో ఖిలాషాపూర్ సర్దార్ సర్వాయి పాపన్న సొంత గ్రామం. 1650 అగస్ట్ 18న పుట్టాడు.గౌడ కులంలో పుట్టిన పాపన్న చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. తల్లి సర్వమ్మే అన్నీ తానై అతడిని పెంచి పెద్దచేసింది. చిన్నతనం నుంచే జమీందార్లు, దొరల అరాచకాలను చూస్తూ పెరిగిన సర్వాయి పాపన్నలో సహజంగానే రాచరికపు వ్యవస్థపై వ్యతిరేకత కూడా పెరుగుతూ వచ్చింది. తల్లి కోరిక మేరకు గౌడ కుల వృత్తిని చేపట్టిన సర్వాయి పాపన్నకు.. దొరల చేతుల్లో, మొగల్ సామ్రాజ్య సైనికుల చేతిలో ఎదుర్కొన్న అవమానాలు వారిపై ఉన్న వ్యతిరేకభావాన్ని మరింత పెరిగేలా చేశాయి. తన స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీర్ సాహేబ్‌లతో కలిసి తమ చుట్టూ జరుగుతున్న అన్యాయాలు, అరాచకాల గురించి వివరించి వారిలో చైతన్యం రగిల్చాడు.

### తెలంగాణ గల్లీ నుంచి ఢిల్లీ వరకూ గడగడలాడించిన సర్దార్

బహుజనుల నుంచి భారీ మద్దతు కూడగట్టుకున్న సర్వాయి పాపన్నకు అనుకోకుండానే ఊహించని ఘటన ఎదురైంది. గ్రామాల్లో శిస్తులు వసూలు చేసుకుని గోల్కొండ కోటకు తిరిగి వెళ్తున్న సైనికులు.. సర్వాయి పాపన్న కల్లు గీసే తాటి చెట్ల వద్ద ఆగి ఎప్పటిలాగే ఎలాంటి రుసుము ఇవ్వకుండా కల్లు సేవించారు%ొ%అదే సమయంలో తన స్నేహితుడిపై దాడి చేశారు. ఆ దాడిని అడ్డుకున్న పాపన్న అక్కడికక్కడే ఆ సైనికుడి మెడ నరికేశాడు..తనపై దాడికి దిగిన మిగిలిన సైనికుల పనిపట్టి%ొ% ఆ సైనికులు వసూలు చేసిన శిస్తును తిరిగి అక్కడి గ్రామాల్లో పేదలకు పంచిపెట్టడంతో మొదలైన సర్వాయి పాపన్న ఉద్యమం ఢిల్లీని గడగడలాడించేవరకూ సాగింది.

### సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న సామాన్యుడు

రాజ వంశానికి చెందినవాడు కాదు..రాజుల అండదండలు లేవు..కానీ అతి సామాన్యుడైన సర్వాయి పాపన్న తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని తయారు చేసుకున్నాడు. అంతకన్నా ముందుగా ప్రజలను దోచుకుతింటున్న పెత్తందార్ల పనిపట్టాడు. జమిందార్లు,




దొరలు దోచుకున్న సొమ్మును తిరిగి దోచుకుని ప్రజలకు పంచుతూ..

మరోవైపు ఆయుధాలు సమకూర్చుకున్నాడు.తాను పుట్టి పెరిగిన ఖిలాషాపురంలోనే ఒక పెద్ద శత్రుదుర్భేద్యమైన దుర్గాన్ని నిర్మించాడు. అక్కడి నుంచే తన రాజ్యపాలన ఆరంభించాడు. తన సైన్యాన్ని వెంటేసుకుని వెళ్లి చిన్న చిన్న సంస్థానాలు, దొరల గడీలపై దాడులు చేసి వాటిని ఆక్రమించుకున్నాడు. రాజ కుటుంబంలో పుట్టకపోయినా.. రాజనీతిజ్ఞిని ప్రదర్శిస్తూ పేదోళ్లకు రాజయ్యాడు, అరాచకుల సింహస్వప్నంగా మారాడు.

బలవంతుల పాలనలో పాలితులెప్పుడు పీడితులే.. అగ్రవర్ణాలది అధికారమయితే నియంతృత్వమే బహుజనులకు బహుమతి అందుకే క్షత్రియుడే కత్తిపట్టాలన్న సూత్రాన్ని ఓ యోధుడు మార్చాడు. సబ్బండ వర్ణాల బలగంతో రాజ్యాధికారం సంపాదించాడు. పూలే కంటే ముందే సామాజిక న్యాయాన్ని ప్రపంచానికి అందించాడు. పాపన్న గౌడ్. వీరత్వంలో శివాజీకి ఏమాత్రం తీసిపోని సర్వాయి పాపన్నను గుర్తు చేసుకుందాం

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్..మూడున్నర శతాబ్దాల క్రితం సంచలనం. రాజ్యాధికారం గురించి కనీసం ఆలోచించడమే పాపమయిన కాలంలో సింహాసనాన్ని అధిష్టించిన బహుజన సింహం.. నవాబుల తాబేదార్ గా మారిన అగ్రవర్ణ దోపిడి వ్యవస్థపై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి.

తండ్రి చిన్నప్పుడే మరణించడంతో తల్లి సర్వమ్మే సర్వస్వమై పాపన్నను పెంచింది .రాచరిక వ్యవస్థ నీడలో జమీన్ దార్లు, జాగీర్ దార్లు సాగిస్తున్న అరాచకాలను ప్రత్యక్షంగా చూడడంతో అతనికి చిన్నతనంలోనే తిరుగుబాటు లక్షణం నరనరాన ఇంకింది. అందుకే ఎలాగైనా ఆ నిరంకుశత్వాన్ని సమాధి చేయాలనుకున్నాడు. కులవృత్తిని కూడా వదిలిపెట్టి ప్రజల కోసం పోరుబాట పట్టాడు. అయితే దోపిడీ పెత్తనాన్ని అణచాలంటే ఒక్కరితో సాధ్యం కాదని మొత్తం బహుజన కులాలను ఏకం చేశాడు.

అందుకే స్నేహితులైనన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాండ్లు, దూదేకుల పీర్ మహ్మద్, కొత్వాల్ మీర్ సాహెబ్ లతో గెరిల్లా సైన్యాన్ని తయారుచేశాడు. భూస్వాములు, వ్యాపారుల గడీలపై, కోటలపై దాడి చేశాడు. సంపదను బహుజన పేదలకు పంచాడు..పన్నెండు మందితో ప్రారంభమైన పాపన్న గౌడ్ సైన్యం పన్నెండు వేలకు చేరింది. చిన్న చిన్న సంస్థాలను ఆక్రమించి రాజ్యాన్ని విస్తరించాడు పాపన్న గౌడ్. మర ఫిరంగుల నుంచి అశ్వబలం వరకు ఒక రాజ్యానికి ఉండవలసిన అన్నీ రకాల సైనిక సంపత్తిని సమకూర్చుకున్నాడు. ఖిలాషాపూర్ లో పటిష్టమైన కోటను కట్టించాడు. పరాక్రమంలోనే కాదు రాజనీతిలో కూడా పాపన్న ఏ చక్రవర్తికి తీసిపోడు. స్వయం సమృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేశాడు. కులవృత్తులను ప్రోత్సహించాడు. వేలాది ఎకరాల్లో తాటి, ఈత, జీలుగు చెట్లను నాటించాడు.

ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు. 1960 దశకం తర్వాత ప్రపంచవ్యాప్తంగా చరిత్ర నూతన పొంతలు తొక్కింది.ప్రత్యామ్నాయ చరిత్ర నిర్మాణంలో విస్మరణకు గురైన ప్రాంతాలు, వ్యక్తుల అస్తిత్వ చరిత్ర నిర్మాణం ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే 17వ శతాబ్దానికి చెందిన సర్వాయి పాపన్న గౌడ్ ప్రస్తావన మన ముందుకు వచ్చింది.

### తొలి బహుజన రాజ్యం

విజయం సాధించినవారి గురించే రాయబడిందే చరిత్ర అయ్యింది. క్షత్రియ రాజులు, అగ్రవర్ణ భూస్వామ్య కులాలవారు వారి ఎదుగుదలకు చేసే ఆక్రమణలు, దోపిడీలు, లూటీలను చరిత్ర గొప్ప పోరాటాలుగా, వారిని పోరాట యోధులుగా చిత్రీకరించింది. వారి ఆధిపత్యాన్ని ఎదిరించిన సర్వాయి పాపన్నను దోపిడీ దొంగగా చిత్రీకరించింది. 'దుర్గములు నిర్మించి, దుర్గములను సాధించి రాజ్యమును విస్తరించుకొన ప్రయత్నించినవాడు దొర గాక దొంగ యెట్లగును' అని ప్రశ్నించిన మల్లంపల్లి సోమశేఖర శర్మ కోణంలో పాపన్న చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది.

పాపన్న తన 59 సంవత్సరాల కాలంలో ఖిలాషాపురం, షాపురం, కొలనుపాక, భువనగిరి ప్రాంతాలను ఆధారం చేసుకొని గోల్కొండ కోటను ఆక్రమించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాట వీరుడు. భూస్వామ్య, బానిసత్వ ప్రభుత్వాలను ప్రత్యామ్నాయ సమాంతర బహుజన రాజ్యాన్ని ఈ గడ్డ మీద ఏర్పాటు చేసిన వీరుడి చరిత్రను చరిత్రకారులు మట్టిలో కప్పేశారు. విజేతలు మాత్రమే నిర్మించిన చరిత్రను పరాజితుల కోణం నుండి పునర్నిర్మాణం చేసుకోవాలి. అధిపత్య కులాలవారు బహుజనులను అణగ దొక్కుతున్న 17వ శతాబ్దంలోనే పాపన్న సైన్యాన్ని తయారు చేసుకున్నడు. అతని నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ నేటి తరం నేర్చుకోవాలి. సబ్బండ వర్గాలను ఏకం చేసి 1675 సంవత్సరంలో మొదలైన పోరాటం సర్వాయిపేట, మొఘల్ అనుయాయులు, ఫౌజీదారుల నుంచి కొల్లగొట్టిన ధనంతో 12 ఎకరాల విస్తీర్ణంలో శత్రు దుర్బేధ్యమైన కోటను నిర్మించుకున్నాడు. సర్వాయిపేట కేంద్రంగా రాజ్య విస్తరణ మెదలుపెట్టి, 1698 తాడికొండ లో 50 ఎకరాల విస్తీర్ణంలో నాలుగు బురుజులతో బలమైన కోటను నిర్మించాడు. షాపురం కోటను 1700 సంవత్సరంలో మొదలుపెట్టి 1705 వరకు నిర్మించినట్టుగా తెలుస్తున్నది. భువనగిరి, భైరాన్‌పల్లి, హుస్నాబాద్ ప్రాంతాలలో రక్షణ స్థావరాలను ఏర్పాటు చేసుకొని పాపన్న 25 సంవత్సరాల కాలం పాటు యుద్ధాలు, పోరాటాలలో మునిగి తేలాడు.

### దక్కన్ నేలమీద చెరగని ముద్ర

సర్వాయి పాపన్న మొఘల్ వైశ్రాయుల నిరంకుశ ఆధిపత్యాన్ని, తన తల్లి పేరును ముందుంచుకుని సర్వాయి పాపన్నగా ప్రసిద్ధి చెందాడు. ఇలా చరిత్రలో తల్లి పేరును తన పేరు ముందు పెట్టుకున్నవారు శాతకర్ణి తర్వాత పాపన్న మాత్రమే. నాటి సమాజంలో పాతుకుపోయిన బలమైన ఫ్యూడల్ శక్తుల కోట గోడలను కూలగొట్టిన యోధుడు పాపన్న. శత్రువులకు చిక్కకుండా, కోటల నిర్మాణం ద్వారా తన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని విస్తరించడం కోసం అహర్నిశలు శ్రమించడం అసాధారణ అంశం.

పాపన్న ఎంతకాలం పరిపాలన చేశాడనే అంశం కన్నా, ఒక సాధారణ వ్యక్తికి ఇంత ఎలా సాధ్యమైందనేది ముఖ్యం.దాదాపు మూడు దశాబ్దాల పాటు కాలానికి ఎదురీది దక్కన్ నేలమీద తనదైన చెరగని ముద్రవేసిన రాజు..... పూలే, పెరియార్, అంబేద్కర్ స్ఫూర్తి నేడు తక్షణ అవసరం అని మాట్లాడుకుంటున్నం. కానీ, దాదాపు శతాబ్దాల కిందనే దీనిని గ్రహించిన పాపన్న స్ఫూర్తిదాయక పోరాటం ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉంది. కులం, మతం, వర్గం, జాతి, అనే సమాజ విచ్ఛిన్నకర అంశాలను పక్కనపెట్టి బహుజన రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. దామాషా ప్రకారం విద్య, ఉద్యోగం, ఆకలి, అంటరానితనం దోపిడీ లేని సమాజం కోసం నడుం బిగించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు మనం ఇచ్చే నివాళి.

**జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్....!**

(శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గారి 374వ జయంతి శుభాకాంక్షలు)



## మౌమిత ఘటనకు నిరసన వ్యక్తం చేసిన మహిళలు

ముదిగొండ మండలం ఆగస్ట్ 18 వాయిస్ టుడే : కలకత్తా లో మౌమిత ఘటనకు నిరసనగా మహిళా ఐద్వా సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు మోర గట్టమ్మ, చావగాని లలిత, కోలేటి అరుణ, మహిళా సంఘం మండల కార్యదర్శి పయ్యావుల ప్రభావతి మాట్లాడుతూ మహిళల పై ఇంత దారుణ ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వాల లోపాల వలనే ఆగడం లేదని వెంటనే అసలు దోషులను కఠినంగా శిక్షలు వేయాలని అక్కడిక్కడే ఉరి తీసే చట్టాలు తేవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో మహిళా సంఘం నాయకులు బండి నాగమణి, ఇనుకొండ సులోచన, మోర సూరమ్మ, మోర మంజుల, కందుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా వుండాలి: సీపి

**పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువతకు 4K రన్**

**పాల్గొన్న జిల్లాల కలెక్టర్లు, జబర్దస్త్ ఫేం..**

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: యువత రాబోవు రోజుల్లో మరింత అభ్యున్నతి సాధించాలనుకుంటే మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వరంగల్ పోలీస్ కమీషనర్ యువతకు సూచించారు. యువతను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మత్తు పదార్థాల నిర్మూలన కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వరంగల్ కమీషనరేట్ పోలీసుల అధ్వర్యంలో యువతకు 4K రన్‌ను నిర్వహించారు. వరంగల్ కమీషనరేట్ పరిధిలోని కళాశాలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులతో పాటు స్థానిక యువతి, యువకులు పాల్గోన్న ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమీషనర్‌తో పాటు , వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా. సత్య శారద, ప్రావీణ్య, ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డితో పాటు జబర్‌దస్త్ ఫేం అదిరే అభి ముఖ్య అతిధులుగా పాల్గోన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ముఖ్య అతిధుల చేత మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు. అనంతరం వరంగల్ పోలీస్ పరేడ్ నుండి ప్రారంభమైన 4K రన్ ను ముఖ్య అతిధులు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ రన్ అదాలత్ సెంటర్ వరకు తిరిగి అక్కడి నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ వరకు కొనసాగింది. చివరగా ఈ పరుగులో



యువతి, యువకుల విభాగాల్లో మొదటగా వచ్చిన ముగ్గరికి ముఖ్యఅతిధుల చేతుల మీదుగా నగదు పురస్కారాలను అందజేశారు. ఈ 4K రన్‌లో పాల్గొన్న విద్యార్థులు, యువతియువకులను ఉద్దేశించి వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలపై వ్యతిరేకంగా యువత ముందుకు సాగాలనే లక్ష్యంతో ఈ 4K రన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని.. ముఖ్యంగా యువత మత్తుపదార్థాలకు దూరంగా వుండాలని, మత్తుపదార్థాలు వినియోగించిన, విక్రయించిన నేరమవుతుందని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. డ్రగ్స్ ఫ్రీ కమీషనరేట్ మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమీషనర్ తెలిపారు. వరంగల్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుయితే మత్తపదార్థాలకు దూరం వుండాలని, మీ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే మీ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. మత్తుపదార్థాలను సేవించే వారిని తక్కువ చేసి చూడకుండా వారిని చేరదీసి మత్తు పదార్థాలక నుండి దూరం చేసేందుకు మనమందరం ప్రయత్నించాలని హనుమకొండ కలెక్టర్ తెలిపారు. ఎన్‌పిడిసిఎల్ చైర్మన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్, రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐ లు, ఎస్ఐ లు, ఆర్.ఎస్ఐ లు, పోలీస్ జాగృతి కళాబృందంతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న: దాస్యం

వాయిస్ టుడే, హనుమకొండ: తెలంగాణ బహుజన వీరుడు, ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని బాలసముద్రం పార్టీ ఆఫీసు కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతిని బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో అధికారికంగా నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. కుల, మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం గొప్ప విషయమన్నారు. పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం బహుజనులందరం పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు, నాయకులు రఘు, రామ్మూర్తి, వెంకన్న, మహేష్, సారంగపాణి, గౌడ సంఘం నాయకులు సదాంత్, శ్రీధర్, వెంకటేశ్వర్లు, విద్యార్థి నాయకులు శరత్, వీరు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఉద్యోగాలకు "ప్రత్యేక చట్టం" చేయాలి

## రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 18 )

కొమరం భీమ్ మీటింగ్ హాల్ నందు జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు బిజ్జా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో ముఖ్యఅతిథిగా హాజరైన ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని ఐదవ షెడ్యూల్ భూభాగం 85 మండలాల్లో పరిధిలో పూర్తిగా 30 మండలాలు పాక్షికంగా 55 మండలాలు 1174 రెవెన్యూ గ్రామాలు 1282 గ్రామపంచాయతీల పరిధిలో ఉంది. ఈ ప్రాంతంలో గిరిజన జనాభా 16 లక్షల 82 వేల మంది నివాసముంటు జీవనం సాగిస్తున్నారు. ఈయొక్క ప్రాంతంలో నివాసం ఉంటున్నటువంటి నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో 1986లో జాతీయ విద్యా విధానం- 1986 అనుసరించి అప్పటి ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 275 ను అమల్లోకి తీసుకువచ్చి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినది. ఈ తరుణంలో గిరిజనేతరులు కోర్టును ఆశ్రయించి ఆ యొక్క జీవోను కోర్టు ద్వారా రద్దు చేపించినారన్నారు.

మరల 2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుతూ వారి భాషలోనే విద్యా బోధించాలని ఉద్దేశంతో జీవో ఎంఎస్ నెంబర్ 3 ను అమల్లోకి తెచ్చి ఈ యొక్క ఐదవ షెడ్యూల్ భూభాగంలోనే భాష,సంస్కృతి , సంప్రదాయాలను కాపాడుతూ ఆదివాసీలను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో జీవో ఎంఎస్ నెంబర్ 3 కీలక పాత్ర పోషించిందన్నారు. గతంలో సుప్రీం కోర్ట్ ఇంద్ర సాహ్ని కేసులో రాష్ట్రాల్లోని రిజర్వేషన్ 50% మించకూడదని చెప్పింది. కానీ ఏజెన్సీ ప్రాంతాలలో 100% రిజర్వేషన్ ఎలా ఇస్తున్నారు .ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని జీవో ఎంఎస్ నెంబర్ మూడు ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కుదరదని జీవో ఎంఎస్ నెంబర్ 3ను సుప్రీంకోర్టు కొట్టి వేసినది. ఇదే ఇంద్ర సాహ్ని కేసు జడ్జిమెంట్ లో మరొక పేరలో కొన్ని ప్రాంతాలు అభివృద్ధి కోసం రిజర్వేషన్ పెంచుకోవచ్చునాన్ని చెప్పిన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1975 ప్రకారంగా లోకల్ బాడీ పోస్టులలో 25% రిజర్వేషన్ కూడా షెడ్యూల్ ట్రైబల్స్ పొందలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం మండలాలు 620 అందులో పూర్తి షెడ్యూల్ మండలాలు 30 పాక్షికంగా షెడ్యూల్ మండలాలు 55,మొత్తం రెవిన్యూ గ్రామాలు 2011 లెక్కల ప్రకారం 10, 434, అందులో షెడ్యూల్ ప్రాంతంలోని రెవిన్యూ గ్రామాలు 1174,మొత్తం గ్రామపంచాయతీలు 12,769, షెడ్యూల్ ప్రాంత గ్రామపంచాయతీలు 1282 ఈ యొక్క చిన్న ప్రాంతమైనటువంటి ఐదో షెడ్యూల్ భూభాగంలో విద్యాభివృద్ధికి, నిరుద్యోగ ఆదివాసి యువతకు ఉపాధి అవకాశాల కల్పించాలని ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వాలు జీవోల ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకి 29 శాఖలో 100% రిజర్వేషన్ కల్పించినారు. విశాలమైన తెలంగాణ రాష్ట్రంలో ఐదో షెడ్యూల్ భూభాగమైనటువంటి చిన్న ప్రాంతంలో చదువుకొని ఇప్పుడిప్పుడే ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకుంటున్న స్థానిక ఆదివాసి యువతకు జీవో ఎంఎస్ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఉపాధి అవకాశాలు కోల్పోయి వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని చిన్న ప్రాంతమైనటువంటి ఐదవ షెడ్యూల్ భూభాగంలోని విద్య అభివృద్ధికి,ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం సుప్రీం కోర్ట్ కొట్టివేసిన జీవో ఎంఎస్ నెంబర్ 3 స్థానంలో 100 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా 5వ షెడ్యూల్డు ప్రాంతం లో పేరా 4 సబ్ పేరా(2) ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం, ట్రైబల్ అడ్వైజర్ కమిటీ గవర్నర్ కి సలహా ఇవ్వడం పేరా 5 సబ్ పేరా(1),(2) షెడ్యూల్డ్ ప్రాంత అభివృద్ధి కి, ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుతూ మెరుగైన విద్య అందించడమే కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం కోసం 29 డిపార్ట్మెంట్స్ లో 100% రిజర్వేషన్ అమలకు "ప్రత్యేక చట్టం "చేసి ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల్ని, ఆదివాసీల ప్రాంతాల్ని రక్షించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో ఏటిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీమల సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడిగ సమ్మయ్య, ఏటిఏ నాయకులు పూనెం వెంకటేశ్వర్లు,నానమాద్రి సత్యనారాయణ, తొలెం వెంకటేశ్వర్లు, కారం రాందాస్,కలం సత్యనారాయణ, కోరెం శ్రీనివాస్,కోర్స చిట్టిబాబు, పడిగ మురళి, అపక శంకర్, సనప రాజేష్, వాసం ఆదినారాయణ, శ్యామల రామారావు, పూనెం రామకృష్ణ, సిద్దబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీ పెరుమాండ్ల హనుమాన్ గుట్ట జాతర

### పోస్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 18: నవాబుపేట మండలం పరిధిలో ఉన్న కాకర్జాల తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ పెరుమాండ్ల హనుమాన్ వార్షికోత్సవాలు పెరుమాండ్ల గుట్ట జాతర ఆహ్వానము వాల్ పోస్టర్లను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రోధినామ సంవత్సరం,వర్షఋతువు, శ్రావణమాసం,బహుళ పంచమి,శనివారం తేది 24.08.2024 నాడు కాకర్జాల తండా గ్రామ శివారులో వెలసిన శ్రీశ్రీశ్రీ పెరుమాండ్ల హనుమాన్ ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యనిర్వాకులు ముడవత్ సంతోష్ నాయక్,లక్ష్మణ్ నాయక్,ధర్మ నాయక్,గజ్జన శంకర్,బాలనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్,నవాబు పేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్,సక్రియా నాయక్, సంజు,రవి,సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు



## టీవైజెఎఫ్ పీవి ప్రభాకర్ రావు జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేసిన జర్నలిస్టులు

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్ట్ 18: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో ఆదివారం టీవైజెఎఫ్ ఛాంబర్స్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు కంగ్టి మండల టీవైజెఎఫ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్ పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్లపై జరుగుతున్న దాడులపై ఖండిస్తున్నామని అన్నారు. కోల్కత్తాలో జరిగిన జూనియర్ వైద్యురాలి జరిగిన అఘాయత్యం పై సంఘటనకు ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు ఇబ్రహీం, ఫయాజ్, ఆర్గనైజ్ సెక్రటరీ జలీల్ రుస్తుం, మండల అధ్యక్షులు షేక్ జలీల్, ఉపాధ్యక్షులు రెడ్డి వినోద్, టీవైజేఎఫ్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



## యాదాద్రిలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదాద్రి క్షేత్రానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. శ్రావణ మాసం కావడంతో వేల మంది సందర్శనకు తరలివచ్చారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా నిత్యాదాయం రూ. 51,15,581 చేకూరిందని ఈవో భాస్కర్‌రావు తెలిపారు. ప్రసాదాల విక్రయంతో రూ. 18,76,440, వాహనాల పార్కింగ్ రుసుం రూ. 6,00,000 చేకూరినట్లు పేర్కొన్నారు.



## రోడ్డు బాగుకు అంతా ఒక్కటయ్యారు..

చర్ల: 'ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు' అని నిరీక్షించకుండా తమ గ్రామ రహదారిని స్వయంగా గ్రామస్థులే బాగు చేసుకున్నారు. మారుమూల బూరుగుపాడు రహదారి దుస్థితిపై గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయుడు సవలం వీరస్వామి ఆదివాసీలతో చర్చించారు. ఇటీవల గర్భిణిని జెట్టీలో మోసుకెళ్లిన దైన్యాన్ని చూసిన ఉపాధ్యాయుడు.. రహదారి బాగుకు చేయూతగా నిలుస్తానని ప్రకటించారు. గ్రామస్థులు సైతం శ్రమదానం చేసేందుకు ముందుకొచ్చారు. స్థానికులు ట్రాక్టర్లను, గ్రావెల్ తవ్వకానికి ఉపాధ్యాయుడు పొక్లెయిన్‌ను ఏర్పాటు చేయించారు. ఇది తెలుసుకున్న సీఐ రాజువర్మ సైతం సహకరించారు. ఆదివారం రోడ్డును బాగు చేసుకున్నారు.



## ఏడేళ్ల పోరాటానికి తెర!

ఇల్లెందు గ్రామీణం: సింగరేణి కారణంగా కుటుంబం రోడ్డున పడిందంటూ ఏడేళ్లుగా ఓ వ్యక్తి సాగిస్తున్న ఆందోళనకు తెరపడింది. ఇల్లెందు పట్టణానికి చెందిన సుందర్‌లాల్‌కు చెందిన సుమారు 50 ఎకరాలను.. ఇల్లెందు, కారేపల్లి మండలాల పరిధిలో జేకే ఓసీ ఏర్పాటుకు సింగరేణి వారు సేకరించారు. అయినా తనను నిర్వాసితునిగా గుర్తించలేదన్నది లోధ్ వాదన. కానీ, సరైన హక్కు పత్రాలు లేవని సింగరేణి, హైకోర్టు నిర్వాసితుడిగా గుర్తించలేదు. దీంతో 'సింగరేణి సంస్థ వలన వీధినపడ్డ రైతు కుటుంబం' పేరుతో ఎండ్లబండిపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుని, దుస్తులపై కూడా రాతలు రాసుకుని భిన్న పద్ధతుల్లో లోధ్ నిరసన వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌లకూ సమస్యను విన్నవించారు. భూమి పరిహారంగా ఇవ్వాలని కోరారు. తమ కుటుంబం చనిపోవడానికి అనుమతి ఇవ్వాలంటూ ఇతని కుమారుడు సంజయ్ ఇటీవల సైకిల్‌పై నేపాల్ దేశ సరిహద్దు వరకూ వెళ్లారు. దిల్లీ జంతర్‌మంతర్ వద్ద కూడా నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం రాత్రి తన క్యాంపు కార్యాలయంలో లోధ్‌తో చర్చించారు. కారేపల్లి వద్ద భూమిని ఇప్పిస్తాను హామీ ఇచ్చారు. దీంతో లోధ్ ఆందోళన విరమించారు.

## 30 రోజులు.. 4000 కి.మీ

### రాయికల్ టు కన్యాకుమారి పర్యావరణ రక్షణ సైకిల్ యాత్ర



రాయికల్: అసలే నిరుపేద కుటుంబం.. ఉండడానికి ఇల్లు లేకపోయినా పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టాడు.. జేబులో రూపాయి లేకున్నా సంకల్పంతో 30 రోజుల్లో 4వేల కి.మీ సైకిల్ యాత్రతో మూడు రాష్ట్రాల్లో అవగాహన కల్పించాడు.. రాయికల్ పట్టణానికి చెందిన షేక్ షఫీ తండ్రి సలీం చిన్నప్పుడే మృతి చెందాడు. తల్లి షమీమా బీడీలు చుడుతూ ముగ్గురు పిల్లలను పోషించింది. పెద్ద కుమారుడు మృతి చెందగా, కుమార్తెకు వివాహం కాగా చిన్నకుమారుడు షఫీ తల్లితో పాటే అద్దె ఇంట్లో ఉంటున్నాడు. పదో తరగతి పూర్తి చేసిన షఫీ వెల్డింగ్ పని చేసేవాడు. పర్యావరణాన్ని కాపాడటానికి మొక్కలు పెంచడమే పరిష్కారమని ఆలోచించాడు. వాహనాల కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని గ్రహించాడు. పర్యావరణ పరిరక్షణకు కాలుష్య రహిత సైకిల్ యాత్రతో అవగాహన కల్పనకు పూనుకున్నాడు. జులై 10న రాయికల్ నుంచి సైకిల్ యాత్రను ప్రారంభించాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా తమిళనాడులోని కన్యాకుమారి వరకు నిత్యం 40 నుంచి 80 కి.మీ సైకిల్ తొక్కుతూ ఆగస్టు 11న కన్యాకుమారికి చేరుకున్నాడు. మూడు రాష్ట్రాల్లోని దాదాపు 15 జిల్లాల్లో యాత్ర చేపట్టాడు. జేబులో రూపాయి లేకుండా ప్రయాణం మొదలు పెట్టినా వెళ్లిన ప్రతిచోట ఆదరించి భోజనం, సదుపాయాలు కల్పించారని, రాత్రి పూట పెట్రోలు బంకుల్లో నిద్రపోయినట్లు వివరించాడు. ఈ యాత్రతో కొందరిలోనైనా మార్పురావాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలని ఉన్న వృక్షాలను కాపాడాలని, సైకిల్ ప్రయాణంతో కాలుష్య రహితమని పట్టణంలో సైకిల్ వినియోగించాలంటూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నాడు.

**భాష రాకున్నా సాయం చేశారు: షఫీ, రాయికల్**

పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని అవగాహన కల్పించేందుకు రాయికల్ టూ కన్యాకుమారి సైకిల్ యాత్ర చేపట్టాను. తమిళనాడు రాష్ట్రంలో భాషా రాకున్నా నా ఆలోచన తెలిసి నన్ను ఆదుకొని సాయం చేశారు. మొక్కల పెంపకం, కాలుష్య నియంత్రణ, వృక్షాల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

## యుటిఎఫ్ ఆద్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



భద్రాచలం, ఆగస్టు 18 (వాయిస్ టు డే ) భద్రాచలం మండలంలో ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను యు టి ఎఫ్ ఆద్వర్యం లో ఆదివారం సన్మానించారు. తెలంగాణ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ఇటీవల పదవీ విరమణ పొందిన ఆర్ఎస్ బాలాజీ రాజు, కుంజా వెంకటరమణమూర్తి కలిసి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘానికి వారు చేసిన కృషిని అభినందించారు. భావి జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని చావా రవి ఆకాంక్షించారు. ఈ విరమణ సమయాన్ని సంఘ సేవకు వినియోగించాలని కోరారు. సామాజిక స్పృహతో సమయాన్ని కేటాయించాలని ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ కృష్ణ, బి కిషోర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు డి.తావూరియా ,ఎస్ శైలజ, ఎస్ విజయ్ కుమార్, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, ఐటీడీఎస్ సబ్ కమిటీ కన్వీనర్ తేజావత్ బాలు, బూర్గంపాడు అధ్యక్షులు ఎం సత్యనారాయణ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, భద్రాచల మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.